మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 47   శుక్రవారం   18 - 07 - 2025   పేజీలు: 8   వెల: 4

## ఆసుపత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత



3లో..






## సీమలో నీటి ప్రాజెక్టులకు ఆద్యుడు ఎన్టీఆర్..

# ఆచరణ నాది

- సీమ కరవు, రైతుల కష్టాలు తెలిసిన వాణ్ని...
- నీళ్లతోనే బతుకులు మారతాయని నమ్మిన వ్యక్తిని
- సంక్షేమం ఇవ్వడం మా గొప్ప కాదు...బాధ్యతగా స్వీకరిస్తున్నాం
- సాగునీటి వినియోగదారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

(మన గళం,కర్నూలు ప్రత్యేక ప్రతినిధి) : రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తిని జీవితంలో ఎప్పటికీ మరవలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చరిత్రలోనే ఇదొక శుభదినం అని తెలిపారు. హంద్రీనీవా పేజ్-1లో భాగంగా పూర్తైన కాల్వలకు నంద్యాల జిల్లా, మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి గురువారం నీటిని విడుదల చేశారు. అనంతరం జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారులతో సమావేశమైన ముఖ్యమంత్రి వారిని ఉద్దేశించి ప్రసంగించారు. సీమ కరవు, కష్టాలు నాకు తెలుసు : సీమలో జన వనరులు పొంగేలా మనం చేస్తున్న గొప్ప ప్రయత్నంలో మరో అడుగు ముందుకేశామని ముఖ్యమంత్రి అన్నారు. సీమ దశను మార్చేది నీళ్లేనని స్పష్టం చేశారు. 'నాలుగు సార్లు సీఎంగా నేను ఎన్నో కార్యక్రమాలు చేశాను. నేను ఈ ప్రాంతంలోనే పుట్టి, పెరిగాను. సీమ కరువు, కష్టాలు తెలిసిన వాణ్ని. ఆనాడు అనంతపురం జిల్లాలో వేరుశెనగ పంట ఎండిపోతే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చాను. సీమలో కరువు వల్ల పశువులకు గడ్డి కూడా వేసుకోలేని పరిస్థితి నెలకొంటే వేరే ప్రాంతాల నుంచి గడ్డి తెచ్చి ఆ పశువులను కాపాడాం. ఒకప్పుడు రాయలసీమ రాళ్లసీమగా,



2 లో..



## అలస్కాలో భారీ భూకంపం..

మన గళం డెస్క్ : అలస్కా రాష్ట్రంలోని ఆలూషియన్ ద్వీపకల్పం సమీపంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.3 నమోదైనట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భూకంప కేంద్రం శాండ్ పాయింట్‌కు దక్షిణంగా 54 మైళ్ల (87 కిలోమీటర్లు) దూరంలో.. ఎపిసెంటర్ 12.5 నుండి 20.1 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భారీ

2 లో..

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్



### ఒక జవాన్, ఇద్దరు మావోయిస్టులు మృతి

మన గళం, రాంచీ : దేశంలో మావోయిస్టులపై కేంద్ర బలగాల అణచివేత కొనసాగుతున్నది. మొన్నటి వరకు కాల్పుల మోతలతో ఛత్తీస్‌గఢ్ అడవులు దద్దరిల్లాయి. తాజాగా జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. ఈ ఘటనలో ఒక సీఆర్పీఎఫ్ జవాన్‌తో పాటు ఇద్దరు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇది బొకారో జిల్లాలోని అటవుల్లో ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయని పోలీసు అధికారులు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోమియా

2లో..



### బోయ నరసింహులు కుటుంబానికి

## అండగా మంత్రి లోకేశ్

మన గళం, రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి నష్టపోయిన కుటుంబాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. 2011లో ప్రత్యర్థులు దారికాచి ద్విచక్రవాహనంపై వెళుతున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ

2లో..

### ఆ లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు

# అంత ప్రేమెందుకో!

- బనకచర్ల ప్రాజెక్టు విషయంలో షర్మిల విమర్శలు



మన గళం, అమరావతి : బనకచర్ల ప్రాజెక్టు అంశంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అందరూ వద్దంటున్న పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో ప్రజలకు అర్థం కావట్లేదంటూ సోషల్ మీడియాలో స్పందించారు. ఆ ప్రతిపాదన పనికిరాదని రాయలసీమ ప్రొఫెసర్లు చెబుతున్నారు... రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు తప్ప ప్రయోజనం లేదని ఇంజినీర్లు మొత్తుకుంటున్నారు... కాంట్రాక్టర్‌కు తప్ప ఏపీకి ఏమాత్రం ఉపయోగపడని గుదిబండ ప్రాజెక్టు కోసం రాష్ట్రాన్ని, పాలనను గాలికి వదిలేసిన చంద్రబాబు, ఢిల్లీ చుట్టూ అంత ఆత్రంగా ఎందుకు తిరుగుతున్నట్టు

2 లో..

### పాకిస్థాన్ సైనికులను హతమార్చిన

## బలూచ్ లిబరేషన్ ఆర్మీ



- కరాచీ నుంచి క్వెట్టాకు వెళుతున్న బస్సుపై దాడి చేసినట్లు వెల్లడి

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) గత రెండు రోజుల్లో 27 మందికి పైగా పాకిస్థాన్ సైనికులను హతమార్చినట్లు ప్రకటించింది. ఈ మేరకు బలూచ్ ఆర్మీ సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఫతే స్క్వాడ్

2 లో..

## తిరుపతిలో విషాదం



- బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న కుటుంబం

మన గళం, తిరుపతి : జిల్లాలో ఘోర విషాద ఘటన వెలుగు చూసింది. చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం మద్దినాయనపల్లి పంచాయతీ పెద్ద హరిజనవాడలో ఓ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యు

2లో..

### ప్రభుత్వ వసతి గృహాల్లో

## సదుపాయాలపై హైకోర్టు ఆగ్రహం

- 228 మంది విద్యార్థినులకు 8 మరుగుదొడ్లేనా?



మన గళం, అమరావతి : రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ, బీసీ, గురుకుల ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల లేమిపై హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. విద్యార్థులు దయనీయ స్థితిలో ఉన్నారని, పడుకోవడానికి పరుపులు, మంచాలు, దుప్పట్లు, దిండ్లు లేవని ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టు మరుగుదొడ్లు లేవని, కొన్నిచోట్ల భవనాలు శిథిలావస్థకు చేరాయని తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు హాస్టళ్లలో ఉండటం కంటే తల్లిదండ్రుల వద్దకు వెళ్లడం ఉత్తమమని ఘాటుగా వ్యాఖ్యానించింది.

2 లో..



### బెంగళూరు తొక్కిసలాటకు

## ఆర్సీబీనే కారణం

మన గళం డెస్క్ : బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది మరణించగా, 50 మందికి పైగా గాయపడ్డారు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు తమ తొలి ఐపీఎల్ టైటిల్

2లో..

# అలస్కాలో భారీ భూకంపం..



భూకంపం సంభవించిన వెంటనే, దక్షిణ అలస్కా, అలస్కా ద్వీపకల్పంలోని కోడియాక్, కోల్డ్ బే, హోమర్ వంటి ప్రాంతాలకు సునామీ హెచ్చరిక జారీ చేశారు. ఈ హెచ్చరిక 700 మైళ్ల సుదీర్ఘ తీరప్రాంతంలో, కెన్నెడీ ఎంట్రన్స్ (హోమర్‌కు 40 మైళ్ల దక్షిణపశ్చిమం) నుండి యునిమాక్ పాస్ (ఉనలస్కాకు 80 మైళ్ల ఈశాన్యం) వరకు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. నేషనల్ సునామీ వార్నింగ్ సెంటర్ ఈ హెచ్చరికను కొన్ని గంటల తర్వాత సునామీ అడ్వైజరీగా డౌన్‌గ్రేడ్ చేసింది. ఆ తర్వాత సుమారు 2:43 %ూవీ% స్థానిక సమయంలో హెచ్చరికను పూర్తిగా రద్దు చేసినట్లు తెలుస్తుంది. అయితే ఈ భారీ భూకంపం ధాటికి పెద్ద ఎత్తున కుదుపులు రాగా.. స్థానికంగా ఉన్న ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసినట్టు తెలుస్తుండగా.. ఈ భారీ భూకంపం ప్రభావంపై ఎటువంటి సమాచారం అందుబాటులోకి రాలేదు.

# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

పోలిస్‌స్టేషన్ పరిధిలోని బిర్‌హోర్‌డెరా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, సీఆర్పీఎఫ్ జవాన్లకు మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. బుధవారం ఉదయం 5.30 గంటల ప్రాంతంలో ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. సీఆర్పీఎఫ్ కోబ్రా బెటాలియన్‌కు చెందిన ఒక జవాన్ ప్రాణాలు కోల్పోయారని బొకారో జోన్ ఐజీ క్రాంతి కుమార్ గడిదేసి తెలిపారు. ఎన్‌కౌంటర్ తర్వాత కూడా ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నదని బొకారో ఎస్పీ హర్విందర్ సింగ్ చెప్పారు.

# పాకిస్థాన్ సైనికులను హతమార్చిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ



కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఒక బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఈ దాడిలో 27 మంది సైనికులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. సైనిక దళాలు ఆ బస్సులో కరాచీ నుంచి క్వెట్టాకు వెళుతుండగా ఈ దాడి జరిగింది. కాగా, సైనికుల బస్సు వెంట సాయుధ కాన్వాయ్ ఉన్నప్పటికీ... బలూచ్ స్నైపర్లు ఆ కాన్వాయ్ ని లక్ష్యంగా చేసుకున్నారు. దాంతో ఆ కాన్వాయ్ అక్కడ్నించి సురక్షిత ప్రాంతానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్‌గంజ్‌లో ఐఈడీ పేల్చిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ మరో ఇద్దరు పాకిస్థాన్ సైనికులను హతమార్చింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను, బుధవారం గుజ్రోకార్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హతమార్చినట్లు బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్యకాలంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ 286 దాడులు చేసింది. వీటిల్లో మూడు ఆత్మాహుతి దాడులు ఉన్నాయి. ఈ దాడులలో 700 మందికి పైగా మృతి చెందగా, 290 మందిని అదుపులోకి తీసుకున్నట్లు బలూచ్ లిబరేషన్ ఆర్మీ చెబుతోంది. ఈ ఏడాది ఒక రైలును హైజాక్ చేయడంతో పాటు, 45 వ్యూహాత్మక ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# బోయ నరసింహులు కుటుంబానికి అండగా మంత్రి లోకేశ్



సభ్యులను ఉండవల్లి నివాసానికి ఆహ్వానించిన మంత్రి నారా లోకేశ్.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆనాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నెలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని మంత్రి లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల బోయ నరసింహులు కుటుంబసభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# బెంగళూరు తొక్కిసలాటకు ఆర్సీబీనే కారణం



విజయాన్ని జరుపుకొనేందుకు నిర్వహించిన విజయోత్సవ పరేడ్ సందర్భంగా ఈ దుర్ఘటన జరిగింది. కర్ణాటక ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించిన నివేదికలో పోలీసుల అనుమతి లేకుండా ఆర్సీబీ ప్రజలను ఆహ్వానించడమే ఈ ఘటనకు ప్రధాన కారణమని ఆరోపించింది. నివేదిక ప్రకారం.. ఆర్సీబీ జూన్ 4 ఉదయం 7:01 గంటలకు సోషల్ మీడియాలో ఉచిత ప్రవేశంతో విధాన సౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం వరకు జరిగే విజయోత్సవ పరేడ్‌లో పాల్గొనాలంటూ ఆహ్వానం పోస్ట్ చేసింది. ఉదయం 8:55 గంటలకు ఆర్సీబీ అధికారిక ఖాతాలో విరాట్ కోహ్లీ వీడియో కూడా పోస్ట్ అయింది. ఇందులో ఆయన బెంగళూరు ప్రజలతో కలిసి విజయాన్ని జరుపుకోవాలని అభిమానులను ఆహ్వానించాడు. ఈ పోస్ట్‌లను 44 లక్షల మంది వీక్షించారు. దీంతో 2-3 లక్షల మంది అభిమానులు స్టేడియం వద్ద గుమిగూడారు. స్టేడియం సామర్థ్యం కేవలం 35,000 మాత్రమే కావడంతో, గేట్ నంబర్లు 1, 2, 21 వద్ద అభిమానులు గేట్లను బద్దలు కొట్టడం వల్ల తొక్కిసలాట జరిగింది. స్టేడియం సమీపంలోని ఒక డ్రైన్‌పై ఉంచిన తాత్కాలిక స్లాబ్ జనం బరువుకు తాళలేక కూలిపోవడం కూడా ఈ ఘటనకు కారణమైందని నివేదిక తెలిపింది. ఆర్సీబీ, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ), ఈవెంట్ నిర్వాహకులైన డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు గేట్ నిర్వహణ, అభిమానుల నియంత్రణలో విఫలమైనట్టు నివేదిక పేర్కొంది. పోలీసులు వెంటనే స్పందించి గాయపడినవారిని ఆసుపత్రులకు తరలించి, పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య గాయపడినవారి ఆరోగ్య పరిస్థితిని విచారించడానికి ఆసుపత్రులను సందర్శించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ ఘటనపై జ్యుడీషియల్ దర్యాప్తుకు ఆదేశించగా, బెంగళూరు పోలీస్ కమిషనర్ బి. దయానంద సహా పలువురు అధికారులను సస్పెండ్ చేశారు.

# సీమలో నీటి ప్రాజెక్టులకు ఆద్యుడు ఎన్టీఆర్... ఆచరణ నాది

ఎడారిగా మారిపోతుందని..ఎవరూ కాపాడలేరని బాధపడే పరిస్థితి ఉంది. రాయదుర్గం ఎడారిగా మారుతుంటే వందల కోట్ల ఖర్చుతో అనేక కార్యక్రమాలు చేశాం' అని సీఎం అన్నారు.

**సీమ చరిత్రను తిరగరాసిన వ్యక్తి ఎన్టీఆర్ :** ఎన్టీఆర్ కరువు సీమ చరిత్రను తిరగరాశారని సీఎం అన్నారు. అప్పట్లో కొందరు సీమకు నీరు రావన్నారని మరికొందరు రాజకీయాలు చేశారని మండిపడ్డారు. 'ఆనాడు హంద్రినీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన మహోన్నత నేత ఎన్టీఆర్ . ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో జరిగిన చర్చలో నా సీమకు నీరిచ్చాకే చెన్నైకి నీరు ఇస్తానని తేల్చి చెప్పారు. 1995లో నేను ఉరవకొండలో హంద్రినీవాకు శ్రీకారం చుట్టాను. అందరూ అసాధ్యం అనుకున్నారు. కాల్వలు వెడల్పు చేయకపోతే చివరి భూములకు నీరు అందదనే ఉద్దేశంతో 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే రూ.3,890 కోట్లు విడుదల చేశాను. 100 రోజుల్లో పనులు పూర్తి చేసి పంప్ లు ఆన్ చేశాం. మరో 15 రోజుల్లో చివరి వరకూ నీళ్లిచ్చి అన్ని చెరువులు నింపే బాధ్యత నేను తీసుకుంటా' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ఇదీ ...సీమపై మా కమిట్ మెంట్ :** హంద్రీనీవా ఫేజ్-2 కూడా పూర్తయితే 6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని ముఖ్యమంత్రి వివరించారు. దీన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, ఇది రాయలసీమపై టీడీపీకి ఉన్న కమిట్ మెంట్ అని అన్నారు. '3,850 క్యూసెక్కుల నీరు అంటే దాదాపుగా 4 టీఎంసీల నీరు ఈ కాల్వ ద్వారా తీసుకెళ్లవచ్చు. 40 టీఎంసీల నీరు తీసుకెళ్లేందుకు అవకాశం వచ్చింది. ఈ శుభ సందర్భంలో రైతన్నలకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. అలాగే మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, నిర్మాణ సంస్థలకు అభినందనలు. గుడ్ జాబ్ అండ్ బిగ్ జాబ్ ..అందుకే శుభాకాంక్షలు చెబుతున్నాను. ఎవరైనా ఒక మంచి పని చేస్తే దాన్ని మనం గుర్తించాలి. మీ అందరి పట్టుదల, కృషి, చిత్తశుద్ధి వల్లే ఇది సాధ్యమైంది. సీమ చరిత్రలో 6 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని ధైర్యంగా చెబుతున్నాం. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురంలో జీడిపల్లి రిజర్వాయర్ నింపుతాం' అని వివరించారు.

**త్వరలో హంద్రీనీవా ఫేజ్ 2 పూర్తి చేస్తాం :** త్వరలో హంద్రీనీవా ఫేజ్ 2 పనుల పూర్తి చేసి సత్యసాయి జిల్లాలో ఉన్న మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి రిజర్వాయర్లు, అన్నమయ్య జిల్లాలో ఉన్న శ్రీనివాసాపురం, అడివిపల్లి రిజర్వాయర్లను నింపుతామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 'నాకు సవాళ్లు కొత్త కాదు. ఒక పని మొదలెడితే అది అయ్యేదాకా నిద్రపోను. అది నా లక్షణం. బెంగుళూరు నుంచి అనంతపురానికి కియాను రమ్మంటే నీరు లేకుండా ఎలా పరిశ్రమ పెట్టాలన్నారు. 8 నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్ , కాల్వలు పూర్తి చేసి కియా మోటార్ పరిగెత్తించాను' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**6 లక్షల ఎకరాలకు సాగు,33 లక్షల మందికి తాగునీరు :** హంద్రీనీవా కాల్వల విస్తరణతో నెలకు 4.27 టీఎంసీల చొప్పున 4 నెలల కాలంలో అదనంగా 17 టీఎంసీల నీటిని తరలిస్తామని సీఎం స్పష్టం చేశారు. దీంతో భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. 'ఫేజ్ 1 ద్వారా కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 2,906 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలకు మొత్తంగా 1,98,000 ఎకరాలకు నీరు అందుతుంది. ఫేజ్ 2తో అనంతపురం జిల్లాలో మరో 33,617 ఎకరాలు, సత్యసాయి జిల్లాలో 1,93,383 ఎకరాలు, కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు... మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. రెండు దశలు పూర్తి చేసి...ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో మొత్తం 6 లక్షల ఎకరాలకు నీరు అందిస్తాం. 33 లక్షల మందికి తాగునీటి సరఫరాకు అవకాశం కల్పించామంటే ఇది నా జీవితంలో మర్చిపోలేను. నందికొట్కూరులో నుంచి హంద్రీనీవా నీటిని చిత్తూరుకు తీసుకెళ్తానంటే కొందరు ఎగతాళి చేశారు. ఎన్టీఆర్ కలను తెలుగుదేశం పార్టీ నెరవేర్చింది' అని సీఎం చెప్పారు.

**రాష్ట్రానికే మణిహారంగా రాయలసీమ :** రాయలసీమ రతనాల సీమగా చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిదని, రాష్ట్రానికే మణిహారంగా సీమను తయారుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'ఒక పార్టీకి సీమ అంటే రాజకీయం , రక్తం. నాకు సీమ అంటే నీళ్లు, ప్రజల భవిష్యత్తు. పాదయాత్రలో రాయలసీమ డిక్లరేషన్ పై లోకేష్ చేసిన ప్రకటనను అమలు చేస్తాం. హార్టీకల్చర్‌కు సాగుతో తలసరి ఆదాయంలో కోనసీమను దాటేలా రాయలసీమ మార్చుతాం. సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఢిల్లీ పర్యటనలో కూడా ఇవే అంశాలు చర్చించాము. ఓర్వకల్లు-లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కర్నూలు, ఓర్వకల్లు లో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి. కర్నూలులో హైకోర్టు బెంచ్ తెస్తాం. కడపలో స్టీల్ ప్లాంట్ త్వరలో మొదలు పెడతాం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**నందికొట్కూరు అభివృద్ధి బాధ్యత నాది :** రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరిచ్చి కనీసం రెండు మెట్ట పంటలు వేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'వేదావతి ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తాం. గోరకల్లు మరమ్మతులకు రూ. 90 కోట్లు మంజూరు చేస్తున్నాం. అలగనూరు జలాశయానికి రూ.36 కోట్లు విడుదల చేసి పూర్తి చేస్తాం. మిట్టూరులో లిఫ్ట్ ఇరిగేషన్ కింద కలవమందలపాడు, హంద్రినీవా సుజల స్రవంతి కెనాల్ నుంచి 19వ కిలోమీటర్ లో ఒక లిఫ్ట్ పెడితే 6 వేల ఎకరాలు సుభిక్షం అవుతుందని స్థానిక రైతులు చెప్పారు. దీని కోసం రూ. 60 కోట్లు విడుదల చేసి త్వరలో పనులు ప్రారంభిస్తాం. నియోజవర్గంలో ఒక మోడల్ స్కూల్, ఆస్పత్రిని నిర్మిస్తాం' అని సీఎం వరాలు కురిపించారు.

# ఆ లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో!

అని షర్మిల ప్రశ్నించారు. "బనకచర్ల లింక్ ప్రతిపాదన పోలవరం అసలు ప్రాజెక్టుకే ఎసరుపెడుతుందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ చెబుతున్నా చంద్రబాబు గారికి ఎందుకు అర్థం కావడం లేదు? మీ సొంత ప్రయోజనాల కోసం ఏకంగా పోలవరాన్నే ముంచేద్దామని ప్లాన్ చేస్తున్నారా? అందుకే ఎత్తు తగ్గించారా? ఏ నీళ్ల కోసం బనకచర్ల లింక్ ప్రతిపాదన చేశారని గోదావరి అథారిటీ అడిగిన దానికి మీ సమాధానం ఎక్కడ? రాయలసీమకు హక్కుగా రావాల్సిన కృష్ణా, తుంగభద్ర నీళ్ల గురించి ఆలోచన చేయకుండా, ముక్కు ఎక్కడంటే తలచుట్టూ తిప్పినట్లుగా గోదావరి నుంచి తెస్తామనడం ఎవరిని మోసం చేయడానికి? 2014 నాటికి మహానేత వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్టులు దాదాపు 39కి పైనే. ఈ 10 ఏళ్లలో టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు తట్టెడు మట్టి కూడా తియ్యలేదనేది కళ్లకు కట్టిన వాస్తవం. పెండింగ్ ప్రాజెక్టులకు సుమారు రూ.40 వేల కోట్లు వెచ్చిస్తే 50 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు, కోటి మంది జనాభాకు తాగునీరు అందుతుందని తెలిసినా... ఇప్పటి కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం బాధాకరం.

# తిరుపతిలో విషాదం



లు నలుగురు ఒకేసారి బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. వారంతా బావిలోకి దూకడాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే అప్పటికే నలుగురిలో ముగ్గురు మృత్యువాత పడ్డారు. తల్లి హేమలత, చిన్న పాప తేజశ్రీ మృతదేహాలను బయటకు తెచ్చారు స్థానికులు. తండ్రి గిరి కొనఊపిరితో ఉండగా 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. పెద్ద కూతురు తనుశ్రీ మృతదేహం కోసం గాలిస్తున్నారు. ఈ ఆత్మహత్యకు ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పాకాల పోలీసులు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ వసతి గృహాల్లో సదుపాయాలపై హైకోర్టు ఆగ్రహం

రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకుని పరిశీలించాక ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

ప్రతిపాదనలతో హాజరుకావాలి: ఉమ్మడి విశాఖ జిల్లా నర్సీపట్నంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో 228 మంది విద్యార్థినులు ఉండగా అందరికీ కలిపి 8 మరుగుదొడ్లే ఉన్నాయి, వాటిలోనూ వినియోగానికి అనువుగా ఉన్నది ఒక్కటేనని మండిపడింది. విజయనగరంలోని అంధుల ప్రభుత్వ పాఠశాలలో 33 మంది ఉంటే వారికి సహాయకుల పోస్టులన్నీ ఖాళీగా ఉన్నట్లు తెలిపింది. ఇంటర్, డిగ్రీ విద్యార్థులు 168 మంది ఉంటే 10 గదులే ఉన్నాయని నివేదికలో వివరించింది. వసతి గృహాల్లో పరిస్థితులు మెరుగుపరిచేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వివరణ ఇచ్చేందుకు ప్రతిపాదనలతో ఈ నెల 21న మా ముందు ఆన్‌లైన్ విధానంలో హాజరుకావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్‌ను ఆదేశించింది.

# ఆసుపత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత






మన గళం కర్నూలు క్రైం: నగరంలోని కల్లూరు చెన్నెమ్మ సర్కిల్ వద్ద ఉన్న ఓ ప్రైవేట్ హాస్పిటల్ వద్ద గురువారం ఉద్రిక్తత నెలకొంది. స్థానికంగా కల్లూరు ఎస్టేట్ లో నివసిస్తున్న ఓ యువతికి సరైన చికిత్స ఇవ్వకపోవడంతో ప్రాణాలు కోల్పోయిందని ఆరోపిస్తూ బంధువులు ఆందోళనకు దిగారు. ఆసుపత్రి వద్ద పెద్ద ఎత్తున హాల్ చల్ చేశారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఈ విషాదం చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా పామిడి మండలం చెందిన అనిత(21)కు ఈనెల 14న జ్వరం వచ్చింది. కుటుంబసభ్యులు ఆమెకు జ్వరం మాత్రలు ఇచ్చారు అయినా కూడా ఆమెకు జ్వరం తగ్గక పోతే మంగళవారం ఆమెను కర్నూలు నగరంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. ఆసుపత్రి సిబ్బంది ఇది సాధారణ జ్వరం అని ఆమె భర్తకు తెలిపారు కాగా అతను ఆమెకు రక్త పరీక్షలు ఏమైనా నిర్వహించండి అని కోరడం జరిగిందని కానీ ఆసుపత్రి సిబ్బంది ఏమి అవసరం లేదు ఇది మామూలు జ్వరమే అని చెప్పగా ఆమె భర్త తనకు వణుకుడు కూడా వస్తుంది అని చెప్పారు దానికి సిబ్బంది జ్వరం కారణంగా చలి వల్ల వచ్చిన వణుకుడుగా చెప్పారని, తరువాత వారు మందులను రాసి ఇచ్చారని అవి వారు వేరొక క్లినిక్ లో వేయించుకుంటాం అని చెప్పి ఆసుపత్రి వారు రాసిన మందులను అక్కడే కొనుగోలు చేసి ప్రైవేట్ క్లినిక్ లో ఆ మందులను వాడారని వాడిన తరువాత తన భార్య ఇంటికి నడుచుకుంటూ వచ్చిందని ముఖం కడుక్కొని జెడ వేసుకొని కాసేపు టీవీ చూసిందని వారి భర్త తెలిపారు. బుధవారం రాత్రి మళ్ళీ తన భార్య అస్వస్థతకు గురైందని. మళ్ళీ తనకు అదే ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ బారికేడ్ పెట్టారని అప్పటికే తన భార్య స్పృహ తప్పిందని తరువాత ఎలాగో లోపలికి వెళ్లగా అక్కడ తన భార్యను స్ట్రెచర్ పైన పడుకోబెట్టడానికి కూడా ఎవరు సహాయం చేయలేదని ఆమె భర్త వాపోయారు. తరువాత వారే శ్రమపడి ఆమెను స్ట్రెచర్ పైన పడుకోబెట్టి లోపలికి వెళ్లగా అటుగా వచ్చిన డ్యూటీ డాక్టర్ ఆమె నాడిని పరిశీలించి ఆమెను ఇక్కడికి తీసుకొచ్చేలోగా ప్రాణం పోయిందని తెలిపారని . అయినా కూడా ఒకసారి సిపిఆర్ చేయాలని డాక్టర్ ను కోరగా వారు ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకోడానికి నిరాకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆమెను ఆసుపత్రి సిబ్బంది పట్టించుకోలేదు అని బంధువులు ఆరోపించారు. 'మీరు ఎక్కడ చూపించుకున్నారు అని నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఓపీ తీసుకురావాలని ఒత్తిడి చేశారు. ఈ క్రమంలో బుధవారం అనిత ప్రాణాలు కోల్పోయింది. ప్రైవేటు వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రాథమిక పరీక్షలు సరిగా చేయలేదని బంధువులు ఆరోపిస్తున్నారు.మరణ వార్త తెలిసి బంధువులు ఆగ్రహంతో ఊగిపోయారు. గురువారం ఉదయం ఆసుపత్రి సిబ్బందిని నిలదీశారు. వారి నుంచి సమాధానం రాకపోవడంతో అక్కడ ఉన్న వస్తువులన్నీ ధ్వంసం చేశారు. ఆసుపత్రి అద్దాలను పగలగొట్టి, కుర్చీలు విసిరేశారు. హాస్పిటల్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న కర్నూలు పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. బంధువులను శాంతింపజేసేందుకు పెద్ద ఎత్తున పోలీసు బలగాలు మోహరించారు. పరిస్థితి అదుపులోకి రావడంతో బంధువులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పోస్టుమార్టం నివేదిక కీలకం: అనిత మృతికి గల నిజమైన కారణం ఏంటనేది పోస్టుమార్టం నివేదికతో నిర్ధారణ కానుంది. మరోవైపు బంధువులు "సాధారణ జ్వరంతో మృతి ఎలా సంభవించగలదు?" అంటూ నిలదీస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్యాన్ని విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ లో భర్త ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు.





## విద్యుత్ భారంపై రౌండ్ టేబుల్ సమావేశం



మనగళం, కర్నూలు సిటీ: విద్యుత్ భారాలపై ప్రజా వేదిక ఆ ధ్వర్యంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పియస్ రాధాక్రిష్ణ అధ్యక్షతన గురువారం రౌండ్ టేబుల్ సమావే శం నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడారు. పేదలపై విద్యుత్ భారం మోపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని, ఐమత్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణం ఆపాలని, బిగించిన స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని, ట్రూ అప్ చార్జీలు, బంధనపు సర్దుబాటు తదితర చార్జీలను రద్దు చేయాలని, పెంచిన విద్యుత్ సుంకాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అదానీ కంపెనీతో జరిగిన సెకీ ఒప్పందాలను రద్దు చేయాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు, ఐద్వా జి ల్లా కార్యదర్శి అలివేలు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశే ఖర్, ఐఎఫ్ టీయూ జిల్లా నాయ కులు తిరుపాలు, ఏఐటీయూసీ నాయకులు హరీష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, ఎ.ఐ. డి.ఎస్.ఒ నాయకుడు మల్లేష్, రైతు కూలి సం ఘం జిల్లా నాయకులు వెంకట స్వామి, సీపీఎం నగర కార్యద ర్శులు టి రాముడు,ఎం.రాజశేఖ ర్, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు వై నగేష్ లు మాట్లాడారు. మీటర్ల ఏర్పాటును నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల కుట్రలపై ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రజా సంఘాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆ దిశగా జూలై 22 వరకు పట్టణ, మండల సదస్సులు నిర్వహించాలని తీర్మానించారు. అదేవిధంగా జూలై 23–29– ఇంటింటి ప్రచారం, సంతకాల సేకరణ, జూలై 30 – ఆగస్టు 4 – వీధి/కాలనీ సమావేశాలు, ప్రదర్శనలు చేపట్టాలన్నారు. ఆగస్టు 5వ తేదీన విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది.

## కర్నూలు ఎయిర్ పోర్ట్‌లో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం





మనగళం, కర్నూలు సిటీ: కర్నూలు ఎయిర్ పోర్టులోలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయునికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. నంద్యాల జిల్లా మల్యాల పంపింగ్ స్టేషన్ నుండి రాయలసీమ జిల్లాలకు కృష్ణా జలాలను విడుదల కార్యక్రమానికి వచ్చిన సీఎం మధ్యాహ్నం 12.37 నిమిషాలకు కర్నూలు ఎయిర్ పోర్టు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కోడుమూరు, ఎమ్మిగనూరు, పత్తికొండ ఎమ్మెల్యేలు బొగ్గుల దస్తగిరి, జయనాగేశ్వర రెడ్డి, శ్యామ్ బాబు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కురువ సంక్షేమం, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర వాల్మీకి సంక్షేమ, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, , పీఎసీఎస్ చైర్మన్ రమణ, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కా రెడ్డి, మాజీ ఎంపీ సంజీవ్ కుమార్, మాజీ ఎంఎల్ సి ఇక్బాల్, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు ఇంచార్జి వీరభద్ర గౌడ్, టీడీపీ నాయకులు తుగ్గలి నాగేంద్ర తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షక సిబ్బందే కీలకం



- అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- వారంలోగా పారిశుద్ధ్యం మెరుగుపరచాలి
- వాణిజ్య దుకాణాల వద్ద చెత్తకుండీలు తప్పనిసరి
- 4 రోజుల్లో ట్రేడ్ బకాయిలను వసూలు చేయాలి
- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ ఆదేశం

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలో మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించడంలో పర్యవేక్షక సిబ్బంది పాత్ర కీలకమని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ అన్నారు. గురువారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పారిశుద్ధ్య విభాగ పర్యవేక్షక సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం బాగుండాలంటే పారిశుద్ధ్యం సక్రమంగా ఉండాలని, అదేవిధంగా ప్రజల సహకారం కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. వారంలోగా పారిశుద్ధ్యాన్ని గాడిలో పెట్టాలని, పర్యవేక్షక సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పారిశుద్ధ్యం లోపిస్తే ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారానికి ఒకసారి ప్రతి డ్రైనేజీ కాలువలో పూడికతీత పనులు చేపట్టాల్సిందేనన్నారు. కార్మికులు యూనిఫాం ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాణిజ్య దుకాణాల వద్ద చెత్తకుండీలు తప్పనిసరి ఉండేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా విధంగా ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, నాలుగు రోజుల్లో బకాయిలను పూర్తి స్థాయిలో రాబట్టాలని ఆదేశించారు. మొండి బకాయిదారులపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడొద్దని స్పష్టం చేశారు. త్వరితగతిన బకాయిలను వసూలు చేయడానికి ఆయా సచివాలయంలోని సహచర సెక్రటరీల సహకారం తీసుకోవాలని, బృందంగా ఏర్పడి 4 రోజుల్లో బకాయిల వసూళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు

## అన్న క్యాంటీన్లలో ఆహారం రుచికరంగా ఉండాలి



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగర పరిధిలో ఉన్న 5 అన్న క్యాంటీన్లలో మూడు పూటలా ఆహారం రుచికరంగా ఉండాలని, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని కమిషనర్ పి.విశ్వనాథ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం ఆయన సెట్కూరు కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్, అలాగే కృష్ణ నగర్, కల్లూరు, బిర్లా కాంపౌండ్, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని, సమన్వయంతో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## సీపీఐ మహాసభలు విజయవంతం చేద్దాం




మనగళం, కర్నూలు టౌన్: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కర్నూలు జిల్లా 24వ మహాసభలు ఆగస్టు 9,10,11 తేదీల్లో కర్నూలు నగరంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, సీనియర్ నాయకులు కె.జగన్నాథం తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నగర సమితి సమావేశం నగర కార్యవర్గ సభ్యులు బి.వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా నిత్యం కరువు కాటకాలతో సతమతమవుతుందని, పాలకులు మారినా ప్రజలకు ఏ మాత్రం న్యాయం జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి దొరకక నిత్యం ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే దుస్థితి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజాప్రతినిధులు, వ్యక్తులు ఎన్నికై, మీద ఉన్నతమైన హోదాల్లో పనిచేసినప్పటికీ ఒరిగిందేమీ లేదన్నారు. విద్యావ్యవస్థ నిర్వీర్యమై, ఫ్యాక్షన్ కోరల్లో చిక్కుకుని వెనుకబాటుతనానికి గురైందన్నారు. దశాబ్దాలుగా రైతులకు సాగు, తాగునీరు కై సీపీఐ ఉద్యమిస్తుందని అన్నారు. ఈ సందర్భంలోనే జిల్లాలో ఉండే పెండింగ్ ప్రాజెక్టులపై, కరువు కాటకాలపై, జిల్లా సమగ్ర అభివృద్ధికై రావాల్సిన నిధులు నియామకాలు, పరిశ్రమలు విద్యాసంస్థలపై సమగ్రంగా చర్చించేందుకు కర్నూలు జిల్లా 24వ మహాసభలకు కర్నూల్ నగరం వేదిక కానుందన్నారు. ఈ మహాసభల సందర్భంగా ఎర్రదండు కవాతు, వేలాదిమంది ప్రజలతో ప్రదర్శన ఉంటుందని చెప్పారు. మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు మహేష్, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న, అన్వర్, ఈశ్వర్, గిడ్డమ్మ, కుమార్, బీసన్న,సోమన్న, ప్రజాసంఘాల నాయకులు నాగేంద్రమ్మ, భారతి, శరత్, అభి, రామాంజనేయులు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సమస్యల కోసం పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలచేస్తున్న పార్టీ... సిపిఐ. ఎర్ర జెండా.

మన గళండోన్ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో డబల్ ఇంజన్ సర్కార్ విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు స్థానిక డోన్ మండలం ఎద్దుపెంట గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ మహాసభను శాఖ కార్యదర్శి ఎర్రిస్వామి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా కె రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాల ను ఒకటి రెండు అమలు చేశారు తప్ప మిగతా వాటి ఊసే లేదన్నారు రాష్ట్రంలో మైనింగ్ వైన్ శాండ్ ల్యాండ్ మాఫియా లను పాలక పార్టీలో యధావిదంగా కొనసాగిస్తున్నాయని ఆరోపించారు కృష్ణా జలాల పున సమీక్ష పేరుతో రాష్ట్రానికి కరువు పెడితే రాయలసీమకు తీవ్ర అన్యాయం చేశారన్నారు ఆపరేషన్ కగార్ పేరుతో దేశంలో పుట్టి పెరిగిన మావోయిస్టులను గిరిజనులను కాల్చి చంపి అటవీ సంపదను ఆదాని అంబానీలకు కట్టబె డుతుందన్నారు మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన నల్లధనం వెలికితీత పన్నుల తగ్గింపు జన్ ధన్ యోజన ద్వారా మహిళల అకౌంట్లో లక్షల జమ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన వంటి వాగ్దానాల అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారు అన్నారు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సమూలంగా మార్చి శ్రమజీవులను దోపిడీ చేస్తున్నారన్నారు వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ పౌరసత్వం పేరుతో మైనార్టీలపై సనాతన పేరుతో దళితులపై దాడులు బాలికలపై అత్యాచారాలు మహిళలపై వేధింపులు పెరి గాయన్నారు ఉమ్మడి కర్నూలు జిల్లాలో భాగంగా ప్రస్తుతం నంద్యాల జిల్లా కు చెందిన సిపిఐ నాయకులు స్వాతంత్ర సమరయోధులు నందికొట్కూర్ ప్రాంతంలో చం ద్ర పుల్లారెడ్డి కామ్రేడ్ మండ్ల సుబ్బారెడ్డి కామ్రేడ్ యాలూరు స్వామి రెడ్డి కామ్రేడ్ కాసిం గార్లు ఆళ్లగడ్డ ప్రాంతంలో కామ్రేడ్ పోచన రామిరెడ్డి కామ్రేడ్ గుర్రం వెంకటరెడ్డి కామ్రేడ్ మంగలి వెంకటేష్ డోన్ తాలూకాలో మిట్టీ నాగప్ప కామ్రేడ్ నక్కి రామన్న నక్కి మౌలాలి కామ్రేడ్ ఎస్ పెద్దయ్య కామ్రేడ్ కల్చర్ల పెద్దిరాజు కామ్రేడ్ లక్షింపల్లి బలరాముడు కామ్రేడ్ సంజీవ్ గాంధీ లాంటివారు ప్రభుత్వాల భూస్వామ్య పెత్తందారుల కు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ఉందని ఆయన అన్నారు డోన్ గడ్డపై 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ సిపిఐ అని పునరుద్ఘాటించారు డోన్ ప్రాంతంలో హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులు నింపాలని జిల్లాలో ఉన్న చెరువులను మరమ్మతులు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి తాగునీరు అందించేందుకు నిధులు నికరజలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు సిపి ఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ డోన్ పట్టణంలోని పేదల కోసం ఇంటి స్థలాలు రుద్రాక్ష గుట్టలో దాదాపుగా 300 మంది లబ్ధిదారులు బేస్ మటలు వేసుకొని వారందరికీ పట్టాల్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన మాజీ మంత్రిబుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేద ప్రజలఉసురుతో ఓటమి చెందారు ఇంటి స్థలాలతో పాటు ఇండ్లు కూడా నిర్మించి ఇస్తామని మాయమాటలు చెప్పి 100 పడకల ఆసుపత్రికి సహకరించండి అని నేషనల్ హైవే రోడ్ లో విపరీతంగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి కర్నూలు కి వైద్యం కోసం వెళ్తే మధ్య మార్గంలో చనిపోతా ఉన్నారు వంద పడకల ఆసుపత్రి ఇక్కడ నిర్మాణం చేపడతామని పేదల పట్టాలు స్థలాలు ఇంటి నిర్మాణం కట్టించే బాధ్యత నాది అని గొప్పలు చెప్పి నట్టేట ముంచిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేదల ఉసురుతో పతలమైనారని వారన్నారు మాజీ కేంద్ర మంత్రివర్యులు డోన్ స్థానిక ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ని సిపిఐ పార్టీ బృందం కలిసి ఇక్కడ జరిగిన అన్యాయాన్ని వివరించాం మీకు చాలా అన్యాయం జరిగింది అని మీకు న్యాయం చేస్తామని సానుకూలంగా స్పందించారు ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ప్రతి పేదవాడికి పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలాలను వచ్చే విధంగా నష్టపోయిన లబ్ధిదారులందరకు న్యాయం చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది పేదలకు న్యాయం జరిగేంత వరకు సిపిఐ పార్టీ పోరాటం ద్వారా సాధిస్తామని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నారాయణ సిపిఐ జిల్లా సమితి సభ్యులు పులి శేఖర్ దళితులకు పోరాట సమితి జిల్లా కార్యదర్శి ప్రభాకరు మండల సహాయ కార్యదర్శి హుస్సేన్ పీరా సీనియర్ నాయకులు ఓబులాపురం వెంకట్రాముడు జయరాముడు వాసు బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య సిపిఐ పార్టీ నాయకులు కోయిలకొండ నాగరాజు సిపిఐ జెండాను ఆవిష్కరించిన పెద్ద రంగన్న పాల్గొన్నారు నూతనంగా ఎద్దు పెంట శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎం ఎర్రి స్వామి జయంనాచారి తదితరులు పాల్గొన్నారు


– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు




## స్టాండింగ్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

మనగళం, కర్నూలు కార్పొరేషన్: నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలకు కమిషనర్ పి.విశ్వనాథ గురువారం షెడ్యూల్ విడుదల చేశారు. శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 లోపు, 24వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 25న నామినేషన్ల పరిశీలన, అదేరోజు అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయనున్నారు. 28వ తేదీ వరకు ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఆగస్టు 1న ఎన్నికలు, అదేరోజు ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నారు. కాగా ప్రస్తుత పాలకవర్గం ఏర్పడి నాలుగు సార్లు ఎన్నికలు జరిగాయి. ఇది చివరిగా జరిగే ఎన్నికలు.

– ఆగస్టు 1న పోలింగ్, ఫలితాలు




## ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు

మనగళం, కర్నూలు సిటీ: నంద్యాల జిల్లా పర్యటన ముగించుకొని సాయంత్రం 4.45 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ తదితరులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. అనంతరం సీఎం కర్నూలు ఎయిర్పోర్ట్ నుండి గన్నవరం ఎయిర్ పోర్ట్ కు బయలుదేరి వెళ్లారు.

## శ్రీచక్ర హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలి

మనగళం, కర్నూలు సిటీ : వైద్యం వికటించి యువతి మృతికి కారణమైన శ్రీచక్ర హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర అబ్దుల్లా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జ్వరం కారణంగా హాస్పిటల్లో వైద్యం కోసం ఆశ్రయిస్తే హాస్పిటల్ వైద్య అధికారులు ,సిబ్బంది తప్పిదం వల్ల వైద్యం వికటించి మహిళ మృతి చెందిందన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేయించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

## గురుకుల పాఠశాలలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మనగళం, కర్నూలు సిటీ: కర్నూలు, నంద్యాల జిల్లాలలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) లో 2025 - 2026 సంవత్సరానికి 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని సెలక్షన్ కమిటీ ప్రటన విడుదల చేసింది. ఈనెల 25వ తేదీన ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఈనెల 18వ తేదీ నుండి 20వ తేదీ లోపు కర్నూలు, నంద్యాల జిల్లాలలో ఉన్న 9 పాఠశాలు, ఏ ఎం జె పి బి సి డబ్ల్యూ ఆర్ పాఠశాలలో అయినా దరఖాస్తు ఫారం పొందవచ్చన్నారు. పూర్తి చేసినటువంటి దరఖాస్తు ఫారంలను ఈనెల 22, 23వ తేదీలలో ఉదయం 10 నుండి సాయంత్రం 4:30 గంటలలోపు కన్వీనర్ పాయింట్ అయిన ఎం జె పి బి సి డబ్ల్యూ ఆర్ స్కూల్ అండ్ కాలేజ్ నెరవాడ పాణ్యం మండలం నంద్యాల జిల్లా నందు అందజేసి హాల్ టికెట్ తీసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం:- 9866559668, 9505171280 ఫోన్ నెంబర్ లను సంప్రదించాలని తెలిపారు.

ఖాళీల వివరాలు

బాలికల విభాగం లో...

ఆరెకల్ : 8 వ తరగతిలో బీసీ -ఏ-1 , ఎస్సీ -1, 9 వతరగతిలో బీసీ -ఏ-1 బీసీ -బి -1

నెరవాడ: 6 వ తరగతిలో- బీసీ -ఇ-1 , ఎస్సీ -1, 7 వతరగతిలో- బీసీ -ఇ-1, 8 వతరగతిలో- బీసీ -ఇ-1

ఆళ్లగడ్డ: 8 వ తరగతిలో- ఆర్ఫన్-1

బాలురు విభాగంలో...

గోరంట్ల : -7వ తరగతిలో ఎస్సీ -1, 9 వతరగతిలో బీసీ -బి -3, బీసీ - సి-1, బీసీ - ఇ -1, ఎస్సీ -1, ఓసీ-1

బనగానపల్లి : 6వ తరగతిలో- బీసీ - ఏ -1 , ఎస్సీ -1, 8 వతరగతిలో బీసీ - ఏ %-%1 , బీసీ -బి -1 ఎస్సీ -1,

9 వ తరగతిలో బీసీ -బి -1, బీసీ - డి -1.

## భగ్గుమంటున్న బంగారం ధరలు.. మళ్లీ లక్ష రూపాయలు..!



మనగళం, బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీ భగ్గుమంటున్నాయి. దిగి వస్తున్న బంగారం ధరలు ఒక్కసారిగా పరుగులు పెడుతున్నాయి. గత కొన్ని రోజులుగా పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు.. గురువారం రాత్రి 8 గంటల సమయంలో ఎగబాకింది. మళ్లీ లక్షరూపాయల చేరువలో ఉంది. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,330 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,050 వద్ద కొనసాగుతోంది. అంటే పది గ్రాముల బంగారం ధర లక్ష రూపాయల వరకు చేరుకునే అవకాశం ఉందంటున్నారు బులియన్ మార్కెట్ నిపుణులు. ఇక వెండి విషయానికొస్తే కిలో వెండి లక్షా 14 వేల రూపాయల వరకు చేరుకుంది. అలాగే కొన్ని ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. చెన్నై, హైదరాబాద్, కోల్‌కతాలలో లక్షా 24 వేల వరకు ఉంది. రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందని మరి కొందరు మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇంటింటి ఓటరు సర్వేపై గురువారం బి.ఎల్.ఓ.లు శిక్షణ ఇచ్చారు.

మనగలం : సున్నిపెంట : శ్రీశైలం మండలం అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకమైన ఓటరు జాబితా తయారీలో భాగంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్య క్రమం ద్వారా బి.ఎల్.ఓ లు ఇంటింటికి వెళ్లి ఓటర్లను విచారించాల్సి ఉంటుం దన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఓటరు నుంచి డిక్లరేషన్ పొందాలని సూచించారు. అనంతరం శిక్షణకు హాజరైన బి.ఎల్.ఓ లు ధృవీకరణ పత్రా లను పంపిణీ చేశారు. సమావేశంలో ఆత్మకూరు తహసీల్దార్ శ్రీనివాసులు, యుగంధర్ రెడ్డి విజయ్ కుమార్ ఎలక్షన్, విభాగం సాయిరాం ఉన్నారు

## రెండు లక్షల తాత్కాలిక ఉద్యోగాలు...! పండుగ సీజన్‌లో నియమించుకోనున్న రిటైల్, ఈ-కామర్స్ సంస్థలు

మనగలం : పండుగ సీజన్ వచ్చిందంటే చాలు దేశవ్యాప్తంగా తాత్కాలిక ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు బోలేడు. వచ్చేది పండుగ సీజన్ కావడంతో కొత్తగా 2.16 లక్షల మందికి సీజనల్ జాబ్స్ లభించనున్నాయని ఓ సర్వే వెల్లడించింది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే ఈసారి రిక్రూట్‌మెంట్లు 15 శాతం నుంచి 20 శాతం వరకు పెరగనున్నాయని వర్క్‌ఫోర్స్ సొల్యూషన్స్ సంస్థ అడెక్కో ఇండియా తాజాగా విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. వీరిలో రిటైల్ రంగంలో అత్యధిక మందికి ఉపాధి లభించనుండగా, ఈ-కామర్స్, బీఎఫ్ఎస్ఐ, లాజిస్టిక్స్, ఆతిథ్య, రవాణా, ఎఫ్ఎంసీజీ రంగాల్లో కూడా లభించనున్నాయని పేర్కొంది. వచ్చే నెలల్లో రక్షాబంధన్, దసరా, దీపావళితోపాటు సీజనల్ సేల్స్, పెండ్లిండ్ల సీజన్ కూడా తోడవడంతో తాత్కాలిక ఉద్యోగులకు డిమాండ్ నెలకొన్నదని తెలిపింది. కొనుగోలుదారుల్లో సెంటిమెంట్ ఆశావాదంగా ఉండటం, సానుకూల వర్షాలు కురుస్తుండటం, ఎన్నికల తర్వాత ఆర్థిక రంగం తిరిగి పుంజుకోవడం ఈసారి ఉద్యోగ నియామకాలు పుంజుకోవడానికి ప్రధాన కారణాలని తెలిపింది. సీజనల్ ఉద్యోగ నియామకాల్లో మెట్రో నగరాలైన ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతాలు ఈ సారి తగ్గనున్నాయి. ద్వితీయ శ్రేణి నగరాలైన లక్నో, జైపూర్, కోయంబత్తూరు, నాగపూర్, భువనేశ్వర్, మైసూరు, వారణాసిల్లో 42 శాతం డిమాండ్ ఉండనున్నది.



# సంపాదకీయం

వ్యవసాయానికి 'ఇథనాల్' ముప్పు

రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండలం, పెద్ద ధన్వాడ వద్ద నిర్మించతలపెట్టిన ఇథనాల్ (ఇథైల్ ఆల్కహాల్) తయారీ పరిశ్రమతో పర్యావరణ, అనారోగ్య సమస్యలొస్తాయని స్థానిక రైతులు ఉద్యమిస్తున్న విషయం తెలిసిందే. తుంగభద్ర నది ఒడ్డున ముప్ఫయి ఎకరాల్లో రూ.190 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ, చుట్టుపక్కల పన్నెండు గ్రామాల నివాసితుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున. ఇది ఒక జీవ ఇంధనం అయినప్పటికీ దాన్ని తయారు చేసే విధానం నీటి కాలుష్యానికి, వాయు, నేల, ఇతరత్రా అనేక కాలుష్యాలకు దారితీస్తుంది. ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఇబిపి) కార్యక్రమంలో పెట్రోల్‌కు కొద్ది పరిమాణంలో దీన్ని కలుపుతారు. ఉదారణకు తొంభై శాతం పెట్రోల్‌లో పదిశాతం ఇథనాల్ కలిపితే దానిని ఇ10 పెట్రోల్ అని, 80శాతం పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలిపితే దాన్ని ఇ20 పెట్రోల్ అని పిలుస్తారు. ప్రత్యామ్నాయ, పర్యావరణ అనుకూల ఇంధనాల వాడకాన్ని ప్రోత్సాహానికంటూ ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం జనవరి, 2003లో ప్రారంభించింది. రవాణారంగంలో మొత్తం చమురు అవసరాల్లో 85 శాతం భారత దేశం దిగుమతి చేసుకుంటున్నది. 98 శాతం శిలాజ ఇంధనాలు వాడుతుండగా కేవలం రెండుశాతం మాత్రమే జీవ ఇంధనాలు వాడబడుతున్నాయి. మనదేశంలో ఇథనాల్ ఉత్పత్తికి ప్రధానంగా చెరకు ప్రాసెసింగ్ ఉప ఉత్పత్తి అయిన మొలాసిస్‌పై ఆధార పడింది. చెరుకు సాగు అధిక మొత్తంలో నీటిని వినియోగించుకోవడం వలన భూగర్భ జలాలు కూడా క్షీణిస్తాయి. అయితే ఈ ఏకైక మార్గం పెట్రోల్‌కు 20శాతం ఇథనాల్(ఇ20 పెట్రోల్) కలిపే లక్ష్యాన్ని సాధించడానికి సరిపోదని నిరూపించబడింది. (వినియోగదారుల వ్యవహారాలు, ఆహార,ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ, 2023). తత్ఫలితంగా, మొక్కజొన్న, దెబ్బతిన్న ఆహార ధాన్యాలు(డిఎఫ్‌జి), భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)ద్వారా లభించే బియ్యం వంటి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా అవసరమైన ఇథనాల్ ఉత్పత్తిని సాధించాలని కేంద్రం నిర్ణయించింది. అందుకు ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ కార్యక్రమానికి అవసరమైన ఇథనాల్ తయారీ కోసం కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ మొక్కజొన్న,ధాన్యం, చెరకు ఆధారిత అనేక ఇథనాల్ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చింది. తెలంగాణ, ఏపీలోని ప్రతిపాదిత ఇథనాల్ తయారీ పరిశ్రమల్లో ఎక్కువ భాగం ధాన్యం ఆధారితమైనవి. ఈ పరిశ్రమలు అసిటాల్డిహైడ్, ఫార్మాల్డిహైడ్, అక్రోలిన్, హెక్సేన్ వంటి ప్రమాద కరమైన వాయు కాలుష్య కారకాలను (హెచ్‌ఎపి/టి) విడుదల చేస్తాయి. నేల, నీరు, గాలిని కలుషితం చేస్తాయి. ఇవి శ్వాసకోశ వ్యాధులు నుండి క్యాన్సర్ వరకు అనేక అనారొగ్య సమస్యలను కలిగి స్తాయని పరిశోధనలో గుర్తించారు. గాలిలోకి ఈ కాలుష్య కారకాలు విడుదల కావటం వలన చుట్టపక్కల గ్రామాల్లోకి ఈవిషవాయువులు ప్రవేశించటమే కాక గ్రామాల్లో వాసనను కలుగచేస్తాయి.అంతర్జాతీయ వర్గీకరణల ప్రకారం, ఎసిటాల్డిహైడ్‌ను, ఫార్మాల్డి హైడ్‌ను, అక్రోలిన్ లను మానవులకు క్యాన్సర్ కారకాలుగా వర్గీకరించారు. హెక్సేన్ వంటి కాలుష్య కారకాలకు గురికావడం వల్ల తిమ్మిరి, జలదరింపు, బలహీనత వంటి తీవ్రమైననాడీ సంబంధిత ప్రభావాలకు గురవుతారు. దేశంలో పర్యావరణ క్లియరెన్స్ నివేదికల నుండి ఈ కాలుష్య కారకాలను తొలగిం చడం వల్ల ఇథనాల్ ప్లాంట్ల సమీపంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్రమైన అనారోగ్యం బారిన పడతారు. అలాగే ఇథనాల్ ఉత్పత్తికి మొక్కజొన్న, బియ్యం,చెరకు వంటి ఆహార పంటలను ఉపయోగించడం ఆహార భద్రతపై కూడా ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఆహార ధాన్యాలను ఉపయోగించే ఇథనాల్ పరిశ్రమల వలన గణనీయమైన కాలుష్యం విడుదలయ్యే అవకాశం ఉంది. అందుకే వీటిని రెడ్ కేటగిరీ పరిశ్రమలుగా గుర్తించారు. అంటే ఇవి అరవై, అంతకంటే ఎక్కువ కాలుష్య సూచిక స్కోరు కలిగిన పారిశ్రామిక రంగాలు. ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి ఆహార ధాన్యాలకు డిమాండ్ పెరగడం వల్ల వ్యవసాయ పద్ధతులు మారిపోయి పంటపొలాలు నిస్సారవంతంగా మారిపోతాయి. ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి అవసరమైన ఒకే పంటను తరచూ పండించటం వలన నేలలో సేంద్రీయ పదార్థాల పరిమాణం, కార్బన్ నిల్వచేసే సామర్థ్యం తగ్గి పోతుంది. ఇథనాల్ ఉత్పత్తి కోసం పంట అవశేషాలను (గడ్డి వంటివి) తొలగించడం వలన నేల కోతకు గురవుతుంది. ఇథనాల్ పరిశ్రమల నుండి వెలువడే కలుషిత నీరు, భూగర్భ జలాలను, చెరువులు వంటి ఉపరితల నీటి వ్యవస్థలను కాలుష్య జలముగా మార్చివేయటం వలన గ్రామాల్లో నీటి కొరత ఏర్పడుతుంది. ఈ నీటిని తాగిన జంతువులు చనిపోతాయి. నారాయణపేట జిల్లాలోని, చిత్తనూర్ గ్రామంలో ఇథనాల్ పరిశ్రమ ద్వారా విడుదలయ్యే వ్యర్థ జలాల్లో ఆమ్లాలు, భారీ లోహాలు కలిగిఉండి చుట్టుపక్కల గ్రామాలకు సరఫరా చేసే ప్రధాన నీటి వనరుల్లో చేరాయి.దీంతో గ్రామస్తులకు చర్మవ్యాధులు సంభవించాయి. అందుకే గద్వాల రైతులు ఈ పరిశ్రమను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ముప్పు తెచ్చే పరిశ్రమలను అనుమతించకూడదు.

# 26,27 వ తేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి

**– గూడూరులో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించండి – ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు సాయి ఉదయ్**

మన గళం,గూడూరు : గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గూడూరు మండలంలో జిల్లా ప్లీనరీ సమావేశాల కరపత్రాలు విడుదల కార్యక్రమంజరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాయి ఉదయ్, జిల్లా కమిటీ సభ్యుడు ఖాజావలి మాట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం విద్యార్థి ఉద్యమాలు వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ప్లీనరీ సమావేశాలు ఎమ్మిగనూరు పట్టణంలో జరుగుతున్నాయి. అధ్యయనం పోరాటం అనే నిదానంతో ఎస్ఎఫ్ఐ ఏర్పడి నేడు విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ విద్యార్థులకు తోడుగా తోడుగా ఉంటూ మంచి విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ప్రయత్నం చేస్తుంది. దేశంలో ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం ద్వారా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే నూతన విద్యా విధానం ద్వారా కేంద్రీకరణ కోరపరేటివ్ కన్న మతోన్మాద విధానాలు తీసుకువచ్చి భారత రాజ్యాంగ మౌలిక స్వరూపాలు అయిన లౌకిక ప్రజాస్వామ్య స్వామి ఫెడరల్ స్ఫూర్తిగా లక్ష్యాలను దెబ్బతీస్తే విద్యా విధానం అభివృద్ధి చేసిన కాకుండా తిరోగమన దిశగా తీసుకెళ్తుంది. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బస్సు రవాణా సమస్యలు



పరిష్కరించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ రక్షణ గోడ నిర్మించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో భోజన నాణ్యతను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి.సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జరిగే ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి. ఈ సందర్భంగా గూడూరు మండల నాయకులు వేణు , ఇమ్రాన్ పాల్గొన్నారు.

# సిసి రోడ్లు,కాలువలు ఏర్పాటు చేయాలని రోడ్లపై చేపలు పడుతూ సిపిఎం పార్టీ నాయకుల వినూత్న నిరసన:- సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్

మన గళండోన్ మున్సిపాలిటీగా ఏర్పడి 20 సంవత్సరాలు గడిచిన అనేక వార్డులలో సిసి రోడ్లు కాలువలు లేక కాలనీలోని రోడ్లన్నీ చిన్నపాటి చెరువులుగా తయారయ్యాయని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్,ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం,సిరినా ఆరోపించారు. గురువారం పట్టణంలోని శ్రీరామ్ నగర్, వైయస్ నగర్,నల్లగుట్ట ఏరియాలలో సిసి రోడ్లు, కాలువలు ఏర్పాటు చేయాలని లేని కారణంగా ఎక్కడికక్కడ వర్షపు నీరు చేరి చిన్నపాటి చెరువులుగా మారిన రోడ్లపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు చేపలు పడుతూ వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలు మున్సిపాలిటీగా ఏర్పడి అయినా ఇంకా సిసి రోడ్లు కాలువలు లేక అనేక కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అనేకమంది అంటూ రోగాల బారిన పడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు శివారు ప్రాంతాల పేద ప్రజలు నివసిస్తున్న కాలనీల పట్ల మున్సిపల్ అధికారులు కనీస సౌకర్యాలు కల్పించడంలో సీత కన్ను వివరించడం చాలా దుర్మార్గమని వారన్నారు ఆస్తి ఇంటి నీటి పన్నులు వేల రూపాయలు పేద ప్రజల







నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులకు వారికి కనీస సౌకర్యాలు అయిన కల్పించాలన్న ఇంగిత జ్ఞానం లేకపోవడం చాలా దుర్మార్గమని వారన్నారు 20 సంవత్సరాల నుండి అనేక పార్టీల మున్సిపల్ పాలక పక్షాలుగా వ్యవహరించిన పేద ప్రజల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి కానీ వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని వారు తెలిపారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం దాటిపోయిన ఇక్కడ ఉన్న కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే గారు మున్సిపాలిటీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు పేద ప్రజల కనీస సౌకర్యాల పైన మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తే తొమ్మిది కోట్లకు పైగా నిధులు సిసి రోడ్లు కాలువలు ఏర్పాటు చేయడానికి మంజూరు అయ్యాయని గొప్పలు చెబుతున్నారు కానీ కనీస సౌకర్యాల కల్పన మాత్రం ఆచరణకు నోచుకోవడం లేదని వారన్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సిసి రోడ్లు కాలువలు ఏర్పాటు చేసి ప్రజల కు కనీస సౌకర్యాలు కల్పించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారి ఉద్యమాలు నిర్వహించి మున్సిపల్ అధికారుల మొండివైఖరిని ఎండ కడతామని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో రాజు,సుంకన్న, లక్ష్మీదేవి,హుస్సేన్ బి, నాగేంద్రమ్మ,సుంకులమ్మ, మా దేవి,సులోచన తదితరులు పాల్గొన్నారు.

# కాగితం, నెట్‌వర్కింగ్ రంగాల్లో ఐపీవోల ఆరంభం

మన గళం : పర్యావరణ అనుకూల పేపర్‌ల తయారీలో ప్రత్యేకత కలిగిన సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అలాగే నెట్‌వర్కింగ్ కేబుల్స్, సంబంధిత పరికరాల తయారీలో నిమగ్నమైన ఓరియంట్ కేబుల్స్ (ఇండియా) లిమిటెడ్ సంస్థలు తమ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) కోసం భారత మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి తమ ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ)లను సమర్పించాయి. సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ రూ. 300 కోట్ల సమీకరణ లక్ష్యంతో ఐపీవోకు రానుండగా, ఓరియంట్ కేబుల్స్ రూ. 700 కోట్లు సేకరించాలని యోచిస్తోంది.




సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ ఐపీవో వివరాలు : సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తన ఐపీవో ద్వారా రూ. 300 కోట్ల విలువైన కొత్త షేర్లను జారీ చేయనుంది. అదనంగా, ప్రస్తుతం షేర్లు కలిగిన వారు 3,22,00,000 షేర్లను ఆఫర్ ఫర్ సేల్ మార్గంలో విక్రయించనున్నారు. ఒక్కో షేరుకు రూ. 5 ముఖ విలువ నిర్ణయించారు. ఐపీవో నిధులలో రూ. 177.507 కోట్లను 14 మెగావాట్ల వ్యర్థ–శక్తి క్యాప్టివ్ పవర్ ప్లాంట్, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ స్థాపనకు వినియోగించనున్నారు. ప్రస్తుత తయారీ యూనిట్‌లో రీవైండర్, షీటర్ సామర్థ్యాలను పెంచడానికి, అంతర్గత వేర్‌హౌస్‌ల నిర్మాణానికి రూ. 34.639 కోట్లను కేటాయించనున్నారు. సుమారు రూ. 72 కోట్లను నిర్దిష్ట రుణాలను తీర్చడానికి, మిగిలిన మొత్తాన్ని కంపెనీ సాధారణ వ్యాపార అవసరాలకు ఉపయోగించుకోనుంది. సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ రిటైల్, కార్పొరేట్, విద్యాసంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరమైన రైటింగ్, ప్రింటింగ్ పేపర్, క్రాఫ్ట్ పేపర్, కప్‌స్టాక్ పేపర్ వంటి పర్యావరణ అనుకూల స్పెషాలిటీ పేపర్ ఉత్పత్తులను సరఫరా చేస్తుంది.




ఓరియంట్ కేబుల్స్ లిమిటెడ్ ఐపీవో వివరాలు : ఓరియంట్ కేబుల్స్ (ఇండియా) లిమిటెడ్ తమ ఐపీవో ద్వారా రూ. 700 కోట్ల నిధులను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా రూ. 320 కోట్ల విలువైన కొత్త షేర్లను జారీ చేస్తారు. అలాగే, విక్రయించే వాటాదారులు రూ. 380 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయిస్తారు. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 1గా నిర్ణయించారు. ఈ ఇష్యూ ద్వారా వచ్చే నిధులను తయారీ ప్లాంట్‌లో యంత్ర పరికరాల కొనుగోలు, నిర్మాణ పనుల కోసం దాదాపు రూ. 91.50 కోట్లను కేటాయిస్తారు. సుమారు రూ. 155.50 కోట్లను రుణాల చెల్లింపునకు వినియోగిస్తారు, మిగిలిన నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగిస్తారు. కంపెనీ గత రెండు దశాబ్దాలుగా బ్రాడ్‌బ్యాండ్, టెలికాం, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగాలకు నెట్‌వర్కింగ్ కేబుల్స్, సొల్యూషన్స్, స్పెషాలిటీ పవర్, ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్, ఇతర అనుబంధ ఉత్పత్తులను అందిస్తోంది.

## భారత్‌కు నాటో హెచ్చరికలు రష్యాతో వ్యాపారం చేస్తే 100 శాతం సుంకం..


మన గళం, : భారత్‌కు నాటో కీలక హెచ్చరికలు జారీ చేసింది. మాస్కోతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తే భారత్ సహా చైనా, బ్రెజిల్‌పై 100 శాతం సుంకం విధిస్తామని హెచ్చరించారు. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ఆపేందుకు అగ్రరాజ్యం అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో రష్యాను ఆర్థికంగా దెబ్బతీసేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వకుండా రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్న దేశాలపై భారీ స్థాయిలో సుంకాలు విధించాలని యోచిస్తోంది. మాస్కోతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్న భారత్, చైనాపై 500 శాతం సుంకాలు విధిస్తామని రిపబ్లికన్ సెనేటర్ ఇటీవలే హెచ్చరించిన విషయం తెలిసిందే. తాజాగా నాటో కూడా ఇలాంటి హెచ్చరికలే చేసింది. మాస్కోతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తే భారత్ సహా చైనా, బ్రెజిల్‌పై 100 శాతం సుంకం విధిస్తామని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టె హెచ్చరించారు. చైనా అధ్యక్షుడు, భారత ప్రధాని, బ్రెజిల్ అధ్యక్షుడు.. ఎవరైనా సరే రష్యాతో వ్యాపారం చేస్తూ వారి నుంచి చమురు, గ్యాస్ వంటివి కొనుగోలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఆయా దేశాలపై 100 శాతం సుంకం విధిస్తామని హెచ్చరించారు. ఇదే సమయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి చర్చలకు రాకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.



### భారత్‌పై అమెరికా 500 శాతం సుంకాలు..!

మాస్కోతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్న భారత్, చైనాపై 500 శాతం సుంకాలు విధిస్తామంటూ రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం ఇటీవలే హెచ్చరించిన విషయం తెలిసిందే. ఇందుకోసం ఓ బిల్లును కూడా తీసుకురానున్న తెలిపారు. 'రష్యా ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ.. ఉక్రెయిన్‌కు సాయం చేయని దేశాల ఉత్పత్తులపై 500 శాతం సుంకం ఉంటుంది. భారత్, చైనా దేశాలు మాస్కో నుంచి 70 శాతం చమురు కొనుగోలు చేస్తున్నాయి' అని అన్నారు. రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగించే దేశాలపై అధిక సుంకాలు విధించేలా ట్రంప్ మద్దతుతో యూఎస్ సెనేట్‌లో బిల్లును తీసుకొస్తామని ఆయన తెలిపారు. ఈ బిల్లు వచ్చే నెలలోనే ప్రవేశ పెట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాగా, రష్యా నుంచి భారత్ పెద్ద మొత్తంలో ముడి చముర కొనుగోలు చేస్తున్న విషయం తెలిసిందే. చైనా సైతం మాస్కో నుంచి చమురును దిగుమతి చేసుకుంటోంది. దీంతో యూఎస్ తెచ్చే ఈ బిల్లు భారత్, చైనా దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది.

## ఏఐతో వ్యాపార భవిష్యత్తుకు కొత్త దారి..!




మన గళం, : టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మరియు స్లోన్ మేనేజ్‌మెంట్ రివ్యూ కలిసి చేపట్టిన ఒక అధ్యయనం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. పెద్ద సంస్థలలో మానవ నిపుణులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమర్థవంతంగా ఎలా కలిసి పనిచేయగలవని ఈ పరిశోధన విశ్లేషిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కంపెనీలు తమ కార్యకలాపాలను మెరుగుపరచుకోవడానికి ఏఐ సాంకేతికతపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్న సమయంలో, ఏఐ వినియోగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను ఈ అధ్యయనం లోతుగా పరిశీలించింది.

పరిశోధన వివరాలు : ఈ అధ్యయనం తయారీ, రిటైల్, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్, ఇంధనం, కమ్యూనికేషన్స్, మీడియా, టెక్నాలజీ వంటి ఆరు కీలక రంగాలపై దృష్టి సారించింది. ఏఐని ఉపయోగించి కంపెనీలు తమ నిర్ణయాలను ఎలా మెరుగుపరుచుకుంటున్నాయో ఇది విశ్లేషించింది. జనరేటివ్ ఏఐ, ప్రిడిక్టివ్ ఏఐ సంప్రదాయ వ్యాపారాలలో గణనీయమైన మార్పులు తీసుకురాగలవని అధ్యయనం స్పష్టం చేసింది. %వీ×ు ూవీ=, ుజూ% సంయుక్తంగా ఒక సంవత్సరం పాటు ఈ పరిశోధనను నిర్వహించాయి. ఈ అధ్యయనంలో వాల్‌మార్ట్, మెటా, మాస్టర్‌కార్డ్, పెర్నాడ్ రికార్డ్ వంటి ప్రముఖ సంస్థల నిపుణులు తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. ఏఐ కేవలం సలహాలు అందించే సాధనం నుండి వ్యాపారాలకు మార్గనిర్దేశం చేసే స్థాయికి ఎదుగుతోంది. అంటే, ఏఐ వ్యాపార పద్ధతులను మెరుగుపరచడమే కాకుండా, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన పూర్తి వివరాలను అందిస్తోంది. ఈ మార్పును వేగంగా స్వీకరించిన కంపెనీలు గణనీయమైన పురోగతి సాధించాయి. మానవ మేధస్సుకు ఏఐని జోడించడం ద్వారా కొత్త అవకాశాలు ఆవిష్కృతమవుతున్నాయని ఈ అధ్యయనం నొక్కి చెప్పింది. స్లోన్ మైఖేల్ ష్రేజ్ మాట్లాడుతూ, "ఇంటెలిజెంట్ కో-ఆర్కిటెక్ట్స్ కేవలం నిర్ణయాల నుండి నేర్చుకోవడమే కాకుండా, నిర్ణయాలు తీసుకునే వాతావరణాన్ని కూడా మెరుగుపరచగలవు" అని పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెరగనున్న జీతాలు..?





మన గళం, : ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పబోతున్నట్లు తెలిసింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీంతో వేతన సంఘం అమలు కోసం చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ 8వ వేతన సంఘం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లను గణనీయంగా పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నట్లు తెలిసింది. ఏకంగా 30 నుంచి 34 శాతం వరకూ పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసే అవకాశం ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఇది జనవరి 2026 లేదా 2027లో అమల్లోకి వచ్చే అవకాశం ఉందని బ్రోకరేజ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. 8వ వేతన సంఘం సిఫార్సుల వల్ల దాదాపు 44 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 68 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాపై దాదాపు రూ. 1.8 లక్షల కోట్ల అదనపు భారం పడే అవకాశం ఉంది. ప్రతి పదేళ్లకు ఒక వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తూంటారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల వేతన నిర్మాణాలను ఈ కమిషన్ సమీక్షించి సవరిస్తుంటుంది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. జనవరి 2016 – డిసెంబర్ 2025 మధ్య ఏడో వేతన సంఘం 14 శాతం జీతాల పెంపును అమలు చేసిన విషయం తెలిసిందే.

## ఎన్‌ఐఆర్‌ఎంతో సిబీ మైనింగ్ ఎంవోయూ... కంట్రోల్డ్ బ్లాస్టింగ్ ప్రాజెక్టుల కోసం మైనింగ్ ఒప్పందం

మన గళం, : మైనింగ్, మౌలిక సదుపాయాల రంగంలో కంట్రోల్డ్ బ్లాస్టింగ్ టెక్నాలజీని ఉపయోగించడంలో ఓ ముందడుగు పడింది. కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని స్వతంత్ర పరిశోధన సంస్థ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ (ఎన్ఐఆర్ఎం), సిబీ మైనింగ్ అండ్ ఇన్‌ఫ్రా కలిసి దేశవ్యాప్తంగా ప్రాజెక్టులలో సహకరించుకునేందుకు ఎంవోయూ కుదుర్చుకున్నాయి. సిబీ సంస్థ వ్యవస్థాపకుడు, ఎండీ సిబీ లూకోస్, ఎన్ఐఆర్ఎం డైరెక్టర్ (అదనపు ఛార్జ్) డాక్టర్ శ్రీపాద్ ఆర్ నాయక్‌లు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ రెండు సంస్థలకు ఉన్న సాంకేతిక నైపుణ్యంతో దేశ వ్యాప్తంగా కీలకమైన ప్రాజెక్టులలో సురక్షితంగా, సరికొత్త సృజనాత్మక పద్ధతుల్లో బ్లాస్టింగ్ పరిషారాలు సుగమం కానున్నాయి.

## చిలకడదుంప.. తింటే ఉండదు చింత



మన గళం, : చిలకడ దుంప చాలా మంచిది. పెద్దల నుంచి పిల్లల వరకు అందరూ దీన్ని తినొచ్చు. ఇందులోని పీచు పదార్థం వల్ల.. ఉదర సమస్యలు దరిచేరవు. వీటిల్లోని పొటాషియం, మెగ్నీషియం బీపీని అదుపు చేస్తాయి. దీన్ని డైట్‌లో చేర్చుకుంటే ఐరన్ లోపాన్ని అధిగమించవచ్చు. చిలకడదుంపలు రుచికరమైనవే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలైనవి. ఇవి పోషక విలువలతో నిండి ఉండటంతో శరీరానికి ఎనర్జీతో పాటు రోగ నిరోధక శక్తిని కూడా ఇస్తాయి. కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండటంతో శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. వ్యాయామం చేసే వారి కోసం ఇది మంచి ఆహారం. జీర్ణవ్యవస్థకు మేలు : చిలకడదుంపలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి మలబద్ధకాన్ని నివారిస్తుంది. మధుమేహ నియంత్రణలో సహకారం: చిలకడదుంపలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటంతో రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేస్తుంది. విషపదార్థాల నివారణ : ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌కి విరుద్ధంగా పనిచేసి క్యాన్సర్ వంటి జబ్బులను నిరోధిస్తాడు. మెరుగైన కళ్ల ఆరోగ్యం : చిలకడదుంపలో బీటా-కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది విటమిన్-ూగా మారి కళ్ల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తపోటు నివారణ: ఇందులో ఉన్న పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించి హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మం, జుట్టు ఆరోగ్యానికి తోడ్పాటు: విటమిన్ జ, విటమిన్ జు వంటి విటమిన్లు చర్మం మెరుస్తూ ఉండేందుకు, జుట్టు ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతాయి. చిలకడదుంపలను మితంగా తీసుకోవడం ఉత్తమం. వాటిని ఆయిల్‌లో వేపితే పోషక విలువలు తగ్గిపోవచ్చు, కాబట్టి ఉడికించి లేదా స్టీమ్ చేసి తినడం మంచిది.

## గుండె ఆరోగ్యం నుండి జుట్టు దాకా.. వీటిని తినడం అస్సలు మిస్ అవ్వకండి..!



మన గళం, కరివేపాకు కేవలం మనం వండుకునే కూరలకి రుచిని ఇవ్వడమే కాదు.. మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఎన్నో రకాల విటమిన్లు, ఖనిజాలు, అలాగే మన శరీరాన్ని కాపాడే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తాయి. కరివేపాకు మన వంటకాల్లో కేవలం సువాసన కోసం మాత్రమే కాదు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పోషకాలు కూడా ఇందులో పుష్కలంగా ఉన్నాయి. వీటిలో విటమిన్లు-ూ, దీ, జ, జు, ఖ.. అలాగే ఐరన్, కాపర్, కాల్షియం, ఫాస్ఫరస్, ఫైబర్ వంటి ముఖ్యమైన పదార్థాలు ఉన్నాయి. ఇవి మన శరీరానికి సంపూర్ణ పోషణను అందిస్తాయి. హార్ట్ హెల్త్.. కరివేపాకు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గే ఛాన్స్ ఉంది. ఇది గుండెను హెల్తీగా ఉంచడంలో హెల్ప్ చేస్తుంది.జీర్ణశక్తి.. ఈ ఆకుల్లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. పేగుల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా.. పచ్చి ఆహారానికి సహాయకంగా ఉంటుంది.ఇమ్యూనిటీ బూస్ట్.. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి రక్షణ కల్పించి వ్యాధులపై పోరాడే శక్తిని పెంచుతాయి.కళ్ళకు రక్షణ.. విటమిన్-ూ సమృద్ధిగా ఉండే కరివేపాకు కళ్లకు మేలు చేస్తుంది. దీన్ని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల చూపు బలంగా మారుతుంది.రక్తహీనతకు చెక్.. ఈ ఆకుల్లో ఐరన్, ఫోలిక్ యాసిడ్ ఉండటంతో రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.లంగ్స్ హెల్త్‌కు బెటర్.. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కలిగిన కరివేపాకు శ్వాసవ్యవస్థకు బలాన్నిస్తుంది. శ్వాస సంబంధిత ఇబ్బందులు తగ్గుతాయి. వెయిట్ లాస్ ఫ్రెండ్లీ.. కరివేపాకు తక్కువ క్యాలరీలతో ఉండటంతో బరువు తగ్గాలనుకునే వారి ఆహారంలో చేర్చడానికి చాలా మంచిది. హెయిర్ హెల్త్‌కు బెస్ట్.. బీటాకెరోటిన్, ప్రొటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు కలిగిన ఈ ఆకులు జుట్టును బలంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. స్కిన్ గ్లో.. కరివేపాకులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి కొత్త మెరుపును ఇస్తాయి. ముడతలు, పింపుల్స్ వంటి సమస్యలను తగ్గించగలవు.

## అంజీర్‌తో నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు..!



మన గళం, హైబీపీని కంట్రోల్ చేయడానికి అంజీర్‌ను తీసుకోవడం మంచిది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఈ, విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. చర్మ సమస్యలను నయం చేసి చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అంజీర్‌ను తీసుకోవడం వల్ల అనేక సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యంగా ఉండొచ్చు. అలాగే యాక్టివ్‌గా కూడా రోజంతా ఉండడానికి సహాయం చేస్తుంది. అంజీర్ పండులో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తద్వారా దీర్ఘకాలిక మలబద్దక సమస్యకు కూడా ఇది ఎఫెక్టీవ్ రెమిడీ. వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారు నానబెట్టిన అంజీర్ తినండి. ఇది బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది ఎందుకంటే ఇందులో క్యాలరీలు తక్కువ. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం వంటి పోషకాలు రక్తపోటును నియంత్రిస్తుంది. తద్వారా మీ గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. అంజీర్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది షుగర్ వ్యాధిగ్రస్థుకు మంచిది. ఇందులో కాల్షియం, మెగ్నీషియం ఉంటుంది ఎముకలకు బలం. నానబెట్టిన అంజీర్‌ను చిన్నారులకు పెట్టడం వల్ల పిల్లలకి చాలా ప్రయోజనాలు కలుగుతాయి. గర్భిణీలు కూడా వీటిని తీసుకోవడం వల్ల ఐరన్ లోపం నుంచి బయట పడతారని నిపుణులు చెబుతున్నారు. అంజీర్ లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మెగ్నీషియం, ఐరన్ వంటివి ఇందులో పుష్కలంగా ఉంటాయి.ఇవి కండరాలను బలంగా మార్చుతాయి. అంజీర్ తీసుకోవడం వల్ల ఫైబర్ బాగా ఎక్కువగా ఉంటుంది. పేగులకి మంచిది. జీర్ణ సమస్యలను తొలగిస్తుంది. ఎముకలు ఆరోగ్యంగా, బలంగా ఉండడానికి అంజీర్‌ను తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా మార్చుతుంది. బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. షుగర్ ఉన్న వాళ్లు అంజీర్ తీసుకోవడం మంచిది. పొటాషియం ఇందులో ఎక్కువ మోతాదులో ఉంటుంది. హైబీపీని కంట్రోల్ చేయడానికి అంజీర్‌ను తీసుకోవడం మంచిది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఈ, విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. చర్మ సమస్యలను నయం చేసి చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అంజీర్‌ను తీసుకోవడం వల్ల అనేక సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యంగా ఉండొచ్చు. అలాగే యాక్టివ్‌గా కూడా రోజంతా ఉండడానికి సహాయం చేస్తుంది.

## మైగ్రేన్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..



డబ్బు డబ్బు అంటూ డబ్బు సంపాదన కోసం నేటి మనిషి అల్లాడుతున్నాడు కానీ.. వాస్తవంగా చెప్పాలంటే.. ప్రపంచంలో అత్యంత ధనవంతుడు ఎవరంటే ఆరోగ్యంగా జీవించే వ్యక్తి అని చెప్పవచ్చు. అందుకనే మన పెద్దలు ఆరోగ్యమే మహా భాగ్యం అని చెప్పారు. అయితే ప్రస్తుతం మనిషి జీవనశైలిలో వచ్చిన అనేక మార్పులతో రకరకాల వ్యాధుల బారిన పడుతున్నారు. అటువంటి వ్యాధులలో ఒకటి మైగ్రేన్. ఈ సమస్య తలెత్తినప్పుడు ఎన్ని రకాల మందులు తీసుకున్నా ఉపశమనం లభించదు. ఒత్తిడి లేదా నిరాశ, మైగ్రేన్ ఉండటం సాధారణం. ఈ మైగ్రేన్ ని తెలుగులో పార్శ్వపు నొప్పి అంటారు. సాధారణంగా తలలో ఒక పక్క తీవ్రమైన నొప్పి వస్తుంది. ఆ సమయంలో తలపై ఎవరో కొడుతున్నట్లు, లేదా సూదులతో గుచ్చుతున్నట్లు ఉంటుంది. అందుకనే మైగ్రేన్ బారిన పడిన వారు పడే బాధ గురించి ఎంత చెప్పినా తక్కువే అంటారు. అప్పుడు వైద్యుడి సలహా మేరకు వెంటనే చికిత్స తీసుకుంటారు. ఇది తాత్కాలికంగా ఉపశమనం ఇస్తుంది. అయితే ఇంట్లో కొన్ని పద్ధతులను ప్రయత్నించడం ద్వారా కూడా మైగ్రేన్ నుంచి ఉపశమనం పొందవచ్చని మీకు తెలుసా.. మైగ్రేన్ కేవలం తలనొప్పి అని ప్రజలు అనుకుంటారు.. అయితే చీజదీ× నివేదిక ప్రకారం.. ఇది మెదడులోని వివిధ భాగాలలో తీవ్రమైన నొప్పిని కలిగించే నాడీ సంబంధిత రుగ్మత. తలలో సగం భాగంలో నొప్పి ఈ ఆరోగ్య సమస్య అంటే మైగ్రేన్ అతిపెద్ద లక్షణం అని చెబుతారు. ఎవరికైనా మైగ్రేన్ వస్తే తలనొప్పి మాత్రమే కాదు వికారం, వాంతులు, చూడటంలో, మాట్లాడటంలో ఇబ్బంది పడతాడు. మైగ్రేన్‌ను పూర్తిగా నిర్మూలించడం అంత సులభం కాదని అంటారు. అయితే తగిన మందులు లేదా పద్ధతులను ప్రయత్నించడం ద్వారా ఖచ్చితంగా ఈ సమస్య నుంచి ఉపశనం పొందవచ్చు. మైగ్రేన్ ప్రభావాన్ని తగ్గించాలంటే ఒత్తిడిని తగ్గించుకోవాలని నిపుణులు అంటున్నారు. దీనితో పాటు జీవనశైలిలో కూడా చాలా మార్పులు చేసుకోవాలి. వేడి లేదా చల్లని కంప్రెస్ ఉపశమనం ఇస్తుంది. ఈ రెండు రకాల కంప్రెస్‌లు తలనొప్పికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయని నిరూపించబడ్డాయి. నుదిటిపై, గొంతు వెనుక కోల్డ్ కంప్రెస్‌ను అప్లై చేస్తే నొప్పి చాలా వరకు తగ్గుతుంది. మరోవైపు గొంతు, భుజంపై హాట్ కంప్రెస్‌ను అప్లై చేస్తే కండరాలను సడలిస్తుంది. మైగ్రేన్ నొప్పి నుంచి మంచి ఉపశమనం కలిగిన అనుభూతి చెందుతారు. శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుకోండి శరీరంలో నీరు లేకపోయినా నాడీ సంబంధిత సమస్యలు వస్తాయని.. వాటిల్లో మైగ్రేన్ ఒకటి అని చాలా తక్కువ మందికి తెలుసు. శరీరంలో తగినంత నీరు లేకపోతే శరీరం ఆక్సిజన్ లేకపోవడంతో బాధపడాల్సి వస్తుందని చెబుతారు. దీనివల్ల మైగ్రేన్ లేదా ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. హెల్త్‌లైన్ ప్రకారం మనం రోజూ కనీసం 2.5 లీటర్లు లేదా 8 నుండి 10 గ్లాసుల నీరు త్రాగాలి. కొబ్బరి నీళ్ళు కూడా తాగవచ్చు. ఒత్తిడిని నిర్వహించడం నేర్చుకోండి ఒత్తిడి అనేది మైగ్రేన్‌కు ప్రధాన కారణం. ఒత్తిడిని తగ్గించుకునే విధానం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ప్రతిరోజూ యోగా లేదా ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి నిర్వహణలో సహాయపడుతుందని మానసిక ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఒత్తిడిని నియంత్రించడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. వంధ్యత్వంతో బాధపడుతున్న వ్యక్తులు ఒత్తిడి నిర్వహణను తెలుసుకుంటే.. ఈ సమస్యను తక్కువ సమయంలోనే నయం చేసుకోవచ్చు. లేదా వంధ్యత్వాన్ని అధిగమించవచ్చు. తగినంత నిద్ర నిద్రకు.. మైగ్రేన్‌కు మధ్య అవినావభావ సంబంధం ఉంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## రాజా సాబ్ వెనక్కు తగ్గే ఛాన్సే లేదు



మన గళం, : డిసెంబర్ 5 విడుదల కాబోతున్న ది రాజా సాబ్ డేట్ మారొచ్చనే ప్రచారం ఒక వర్గంలో మొదలు కావడంతో ప్రభాస్ ఫ్యాన్స్ అయోమయం చెందుతున్నారు. ఇప్పటికే పలు వాయిదాలకు లోనైన ఈ ప్యాన్ ఇండియా మూవీ చెప్పిన టైంకే రావాలని వాళ్ళ కోరిక. ఎవరు ఎలాంటి గాసిప్స్ మొదలుపెట్టినా రాజా సాబ్ రాకలో ఎలాంటి మార్పు ఉండదు. ఒకవేళ సంక్రాంతి ఆప్షన్ ఏమైనా చూస్తున్నారేమో అనే సందేహం రావొచ్చు. కానీ ఆ అవకాశం కూడా లేదు. ఎందుకంటే సోలో డేట్ వదిలేసి అనవసరంగా కాంపిటీషన్ లో దిగడం వల్ల ఓపెనింగ్స్ తో పాటు వసూళ్లు ఎఫెక్టవుతాయి. ప్రభాస్ వస్తాడని అందరూ తప్పుకోలేరుగా. ప్రాక్టికల్ గా చూస్తే డిసెంబర్ 5 బెస్ట్ డేట్. ఎందుకంటే అదే తేదీకి వచ్చిన పుష్ప 2 ది రూల్ రెండు వేల కోట్లకు దగ్గరగా వెళ్ళింది. పరిమిత మార్కెట్లతోనూ యానిమల్ డిసెంబర్ మొదటి వారంలో వచ్చి తొమ్మిది వందల కోట్లకు పైగా కొల్లగొట్టింది. ఇవి సోలోగా రావడం ఎంత పెద్ద మేలయ్యిందో డిస్ట్రిబ్యూటర్లను నిద్రలో లేపి అడిగినా చెబుతారు. ది రాజా సాబ్ కూడా ఇదే స్ట్రాటజీని ఫాలో కావాలని చూస్తోంది. ఎందుకంటే ఒకవేళ సంక్రాంతిని వెళదామనుకునా చిరంజీవి రావిపూడిల మెగా 157 బరిలోనే ఉంటుంది. డాకు మహారాజ్, గేమ్ ఛేంజర్ లను దాటుకుని సంక్రాంతికి వస్తున్నాంతో అనిల్ ఎంత పెద్ద హిట్టు కొట్టాడో చూశాం. రవితేజ కిషోర్ తిరుమల సినిమా, నవీన్ పోలిశెట్టి అనగనగా ఒక రాజు ఆల్రెడీ అఫీషియల్ గా బరిలో ఉన్నాయి. అసలైనది మరొకటి ఉంది. విజయ్ జన నాయగన్ పొంగల్ కే వస్తుంది. రాజా సాబ్ కనక పండగ సీజన్ కోరుకుంటే తమిళనాడు, కేరళలో విజయ్ వల్ల ప్రభాస్ ఓపెనింగ్స్, థియేటర్ పంపకాలు ప్రభావితం చెందుతాయి.

# 50 కోట్లు కాదు ఇంకా ఎక్కువే ఇవ్వొచ్చు

మన గళం, : దర్శకుడు లోకేష్ కనగరాజ్ తాను కూలికి 50 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నట్టు ఓపెన్ గా ఒక ఇంటర్వ్యూలో చెప్పడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. మామూలుగా స్టార్ డైరెక్టర్లు ఓపెన్ ప్లాట్ ఫార్మ్స్ మీద పారితోషికాల గురించి మాట్లాడరు. ఒకవేళ మీడియాలో ఏమైనా నెంబర్లు వచ్చినా మౌనంగా దాటేస్తారు తప్పించి ఔననో కాదనో చెప్పరు. కానీ లోకేష్ మాత్రం బాహాటంగా ఒప్పేసుకున్నాడు. అంతే కాదు లియో ఆరు వందల కోట్లు వసూలు చేసింది కాబట్టి ఇప్పుడు తాను తీసుకునే మొత్తాన్ని రెట్టింపు చేయడంలో తప్పేముందని అడిగాడు. మార్కెట్ డిమాండ్ ప్రకారమే తనకిస్తున్నారని వివరణ ఇచ్చాడు. లోకేష్ చెప్పిందాంట్లో పూర్తి లాజిక్ ఉంది. ఎందుకంటే కూలికి ఇంత క్రేజ్ రావడానికి కారణం కేవలం రజనీకాంత్ ఒక్కరే కాదు. ఒకవేళ ఇదే సినిమా ఇదే టైటిల్ తో దర్శకుడు ఏ వెంకట్ ప్రభునో లేదా లింగుస్వామినో అయ్యుంటే పరిస్థితి ఎలా ఉండేది. ఖచ్చితంగా ఇప్పుడున్న హైప్ లో సగం మాత్రమే ఉండేది. ఎందుకంటే రజని పేరు మీదే బిజినెస్ జరగడం లేదు. జైలర్ మినహాయించి పెద్దన్న, పేట, కాలా, కబాలి, 2.0 మన దగ్గర ఏమయ్యాయో అందరికీ తెలిసిందే. కానీ ఇప్పుడు లోకేష్ బ్రాండ్ తలైవర్ కు తోడవ్వడం వల్ల ఎక్కడ లేని అంచనాలు పెరిగిపోయి ప్రాజెక్టుకి అన్ని భాషల్లో క్రేజ్ వచ్చింది. ఈ లెక్కన లోకేష్ కనగరాజ్ అమీర్ ఖాన్ తో చేయబోయే మూవీకి వంద కోట్లకు పైగా తీసుకున్నా ఏ మాత్రం ఆశ్చర్యపోనక్కర్లేదు. కూలి బ్లాక్ బస్టర్ అయితే అంతకన్నా



ఎక్కువ ఇచ్చినా షాకవ్వాల్సిన పని లేదు. రెండేళ్లు ఈ మూవీ కోసం కష్టపడిన లోకేష్ దీన్ని ప్యాన్ ఇండియాలో తీయాలనే తాపత్రయం చూపించకపోవడం మెచ్చుకోవాల్సిన విషయం.

# ఇండియన్ 3 మోక్షానికి రజనీకాంత్ చొరవ ?

మన గళం, : లెజెండరీ హీరో అండ్ డైరెక్టర్ కమల్ హాసన్, శంకర్ లు ఎంత బ్యాడ్ ఫేజ్ లో ఉన్నారో చెప్పనక్కర్లేదు. ఇండియన్ 2, థగ్ లైఫ్ డిజాస్టర్లతో లోకనాయకుడు డీలా పడగా భారతీయుడు 2, గేమ్ ఛేంజర్ తో ఇండియన్ స్పిల్బర్గ్ తన భవిష్యత్తునే ప్రశ్నార్థకం చేసుకున్నారు. వీళిద్దరి కలయికలో పెండింగ్ ఉండిపోయిన సినిమా ఒకటుంది. అదే ఇండియన్ 3. ఎప్పుడు ఎక్కడ రిలీజవుతుందో ఎవరికీ తెలియదు. కొందరు థియేటర్ అన్నారు, మరికొందరు ఓటిటి అన్నారు ఇంకొకరు అసలు వెలుగులోకి రాదన్నారు. ఇంత సందిగ్ధం మధ్యలో ఈ ప్యాన్ ఇండియా మూవీ మోక్షానికి రజనీకాంత్ చొరవ తీసుకున్నట్టు చెన్నై టాక్. తనకు బాగా కావాల్సిన లైకా ప్రొడక్షన్స్, శంకర్ తరఫున కమల్ హాసన్ తో మాట్లాడి వీలైనంత వేగంగా దీన్ని బయటికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేసుకోమని ముగ్గురితో మాట్లాడి ఒప్పించారట. బ్యాలన్స్ ఉన్న షూటింగ్, రీ రికార్డింగ్, డబ్బింగ్ తదితర కార్యక్రమాలకు ఎలాంటి రెమ్యునరేషన్ డిమాండ్ చేయకూడదనే నిబంధనకు కమల్, శంకర్ ఇద్దరూ అంగీకరించినట్టు వినికిడి. రిలీజయ్యాక ఒకవేళ సినిమా బ్లాక్ బస్టర్ అయితే ముందు వచ్చిన నష్టాలన్నీ పోను ఎంతైతే మిగులుతుందో దాని నుంచి పారితోషికాలు తీసుకోవచ్చుట. అధికారికంగా ఇదంతా బయటకు చెప్పలేదు కానీ కోలీవుడ్ వర్గాల్లో టాక్ ఉంది. నిజానికి అసలైన కథ ఇండియన్ 3లోనే ఉంది. కేవలం సీక్వెల్ క్రేజ్ మీద ఎక్కువ డబ్బు చేసుకునే ఉద్దేశంతో ఇండియన్ 2ని చుట్టేయడం దారుణమైన ఫలితాన్ని ఇచ్చింది. ఫలితంగా మూడో భాగం మీద కొంచెం కూడా క్రేజ్ లేకుండా పోయింది. ఇప్పుడు మార్గం సుగమం కావడం అభిమానులకు శుభ వార్తే. సేనాపతి ఉగ్రవాదిగా మారడానికి



కారణాలు, బ్రిటిషర్లతో అతను చేసిన యుద్ధాలు తదితర చాలా అంశాలు ఇండియన్ 3లో ఉండబోతున్నాయి. అనిరుద్ రవిచందర్ అందించిన మెయిన్ సాంగ్స్ ఇందులో చూడచ్చు. కమల్ కు జోడిగా కాజల్ అగర్వాల్ దర్శనం కూడా పార్ట్ 3లోనే జరగనుంది. చూద్దాం ఇదెంతవరకు నిజమో.

## బ్లాక్‌బస్టర్ సీక్వెల్.. పక్కానే కానీ



మన గళం, : బాలీవుడ్లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్లలో 'భజరంగి భాయిజాన్' ఒకటి. 'బాహుబలి' రిలీజైన కొన్ని వారాలకే విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్నందుకుంది. బాలీవుడ్లో రూ.500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన తొలి చిత్రంగా నిలిచింది. సల్మాన్ ఖాన్ కెరీర్లో కంటెంట్ పరంగా కూడా బెస్ట్ మూవీస్‌లో ఒకటిగా దీన్ని చెప్పొచ్చు. ఈ సినిమాకు సీక్వెల్ తీయడం గురించి ఎప్పట్నుంచో చర్చ జరుగుతోంది. ఈ మూవీకి కథ అందించిన విజయేంద్ర ప్రసాదే.. సీక్వెల్ కోసం ఒక లైన్ రెడీ చేశారు. దాన్ని గతంలో సల్మాన్ ఖాన్‌కు చెబితే.. ఆయన ఆసక్తి ప్రదర్శించారని కూడా అన్నారు. కానీ తర్వాత ఏమైందో తెలియదు.ఐతే ఇప్పుడు దర్శకుడు కబీర్ ఖాన్ 'భజరంగి భాయిజాన్' సీక్వెల్ గురించి మాట్లాడాడు. ఆ సినిమా కచ్చితంగా తీస్తామని ప్రకటించారు. కానీ అందుకోసం తొందరపడమని స్పష్టం చేశాడు. "అన్ని సినిమాల సీక్వెల్స్, ఫ్రాంఛైజీలు మంచి స్పందన తెచ్చుకుంటున్నాయి. అలాంటి సమయంలో భజరంగి భాయిజాన్ సీక్వెల్ చేయడం మంచి ఆలోచనే అవుతుంది. గత రెండు దశాబ్దాల్లో అత్యంత ఆదరణ పొందిన చిత్రాల్లో ఒకటైన చిత్రం ఇది. కానీ ఆ సినిమా క్రేజ్‌ను క్యాష్ చేసుకోవడానికి, స్వప్రయోజనాల కోసం సీక్వెల్ తీయాలనుకుంటే కరెక్ట్ కాదు. మేం సీక్వెల్ చేస్తే.. అది ఫస్ట్ పార్ట్ కంటే గొప్పగా ఉండాలి. అలాంటి కథ ఎప్పుడు రెడీ అయితే అప్పుడు సినిమాను మొదలుపెడతాం. అది ఈ ఏడాది కావచ్చు. వచ్చే ఏడాది కావచ్చు. ఇంకా టైం పట్టొచ్చు. కానీ కథ గొప్పగా తయారైనపుడే సినిమా మొదలవుతుంది" అని కబీర్ ఖాన్ చెప్పారు. మరి అంత గొప్ప కథను మళ్లీ విజయేంద్ర ప్రసాదే ఇస్తారా.. లేక కబీర్ వేరే రచయితల సాయంతో స్క్రిప్టు రెడీ చేస్తారా అన్నది చూడాలి.

# రంగుల్లో వెన్నెలలా.. కలర్‌ఫుల్ డ్రెస్‌లో అదిరిపోయిన కీర్తి!



మన గళం, : బ్యూటీ కీర్తి సురేష్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. రామ్ పోతినేని నేను శైలజా సినిమాతో ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకొని, అనతికాలంలోనే ఈ ముద్దుగుమ్మ స్టార్ నటిగా తన సత్తా చాటుకుంది. వరసగా స్టార్ హీరోల సరసన నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ బ్యూటీ తెలుగులో అగ్రహీరోలందరి సినిమాల్లో నటించి మంచి ఫేమ్ సంపాదించుకున్న విషయ తెలిసిందే. ఇక ప్రస్తుతం ఈ అమ్మడుకు తెలుగులో అవకాశాలు తగ్గడంతో ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్ చెక్కేసి, అక్కడ వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. బేబీజాన్ సినిమాతో బాలీవుడ్ ప్రేక్షకులను పలకరించిన ఈ బ్యూటీ, బాలీవుడ్ లోనే మరో ప్రాజెక్ట్ కూడా సైన్ చేసినట్లు తెలుస్తుంది. ఇక ఇదిలా ఉంటే ఈ బ్యూటీ తన చిన్ననాటి స్నేహితుడు ఆంటోని థట్టిల్ ను డిసెంబర్ 12,2024లో బంధుమిత్రుల సమక్షంలో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఇక పెళ్లి తర్వాత ఈ బ్యూటీ గ్లామర్ మరింత పెంచిందనే చెప్పాలి. ఎందుకంటే ఈ మధ్య ఈ అమ్మడు తన అంద చందాలతో సోషల్ మీడియాలో తెగ హల్ చల్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ మల్టీ కలర్ ఫ్రాక్‌లో తన అభిమానుల ముందుకు వచ్చింది. ఈ ఫొటోల్లో ఈ ముద్దుగుమ్మ అందానికి ఎవ్వరైనా సరే ఫిదా అయిపోవాల్సిందే. అంతలా తన అంద చందాలతో మాయ చేస్తుంది ఈ బ్యూటీ. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు ఈ అమ్మడు తన సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అయితే ఈ బ్యూటీ ధరించిన ఫ్రాక్ వివిధ రంగులతో ఉండటంతో, ఈ ఫొటోస్ చూసిన ఈ బ్యూటీ అభిమానులు ఏంటీ కీర్తి.. ఈ అతుకుల డ్రెస్ ఎక్కడ కుట్టించావు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇంకొందరేమో, పాత సినిమా ట్రెండ్ గుర్తు చేశావంటూ కీర్తిని పొగిడేస్తున్నారు. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

# డిఫరెంట్ కాన్సెప్ట్‌తో..

మన గళం, : వైరల్ షార్ట్ ఫిల్మ్‌గా పేరొందిన 'ఆ గ్యాంగ్ రేపు', దానికి స్వీకెల్‌గా రూపొందిన 'ఆ గ్యాంగ్ రేపు-2' షార్ట్ ఫిల్మ్‌ను తెరకెక్కించిన టీమ్ నుండి రాబోతున్న మరో క్రైమ్ థ్రిల్లర్ 'ఆ గ్యాంగ్ రేపు-3'. త్వరలోనే ప్రముఖ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు యోగేష్ కుమార్ మాట్లాడుతూ,'2015లో అనుకోకుండా నేను చేసిన చిన్న ప్రయత్నం వైరలై, మంచి గుర్తింపు తెచ్చింది. 'గ్యాంగ్ రేపు 2ః కూడా హిట్ అయ్యింది. నా స్నేహితుడు ఈ సినిమాను ప్రొడ్యూస్ చేశారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో చేసిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుంది. అందర్ని అలరించే సన్నివేశాలు ఈ చిత్రంలో చాలా ఉంటాయి' అని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'ట్రైలర్‌లోనే దర్శకుడి విజన్ అర్థమైపోతుంది. మంచి టీమ్‌తో చేసిన సినిమా ఇది. అందరూ హార్డ్ వర్క్‌తో చేసిన ఈ సినిమా తప్పకుండా విజయవంతం అవుతుంది' అని నిర్మాత నోక్షియస్ నాగ్స్ అన్నారు. నరేన్ అన్నసాగరం, ప్రీతి సుందర్, సందీప్ సాండిలియా, దయానంద్ రెడ్డి, మహిపాల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి బ్యానర్: సహచర ప్రొడక్షన్స్, నిర్మాత: నోక్షియస్ నాగ్స్, దర్శకుడు: యోగేష్ కుమార్, డీఓపీ: నాని ఐనవల్లి, సంగీతం: కబీర్ రఫీ, ఎడిటర్: అనిల్ కుమార్ జల్లు.



# విఫణి..ముంగిట..విల,విల

(మన గళం,కర్నూలు ప్రత్యేక ప్రతినిధి) : వీధిలో వినియోగదారులు..విల,విలలాడిపోత వినియోగించక తప్పని వినిమయ వస్తువులు అంటే సరుకులను కొనుగోలు చేయలేక అవస్థలు పడుతున్నారు. మానవ మనుగడ సజావుగా కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ నిత్యావసర సరుకులను,కూరగాయలను వినియోగించక తప్పని పరిస్థితి. అయితే సరైన ఉద్యోగ,ఉపాధి అవకాశాలు గణనీయంగా పడిపోయిన ప్రస్తుత తరుణంలో బతుకు బండిని లాగేందుకు సగటు మనిషి అపసోపాలు పడుతున్నాడు. ఇలాంటి దుస్థితిలో ఓ వైపు నిత్యావసర సరుకుల ధరలు కొండెక్కి కూర్చుని ఉండగా, మరోవైపు మార్కెట్లలో కూరగాయల ధరలు కొనుగోలు దారుల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. కర్నూలు విషయానికే వస్తే నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 52 వార్డుల పరిధిలో దాదాపుగా 7 లక్షల మంది జనాభా నివాసముంటున్నారు. వారి కోసం ప్రభుత్వం నగరంలోని స్థానిక సి.క్యాంప్,కొత్తపేట,వి.ఆర్.కాలనీ, తదితర ప్రాంతాల్లో కొన్ని రైతుబజార్లను ఏర్పాటు చేసింది. రైతులు,వ్యాపారుల నుంచి టోకున కొనుగోలు తక్కువ ధరలకే కూరగాయలను విక్రయించే ఏర్పాట్లు చేసింది. ఈ రైతు బజార్లలో ధరలు తక్కువగా ఉండగా, ఇక బహిరంగ మార్కెట్లు, మాల్స్ లలో కొంత కూరగాయల ధరలైతే ఎక్కువగా ఉండడం సహజమే. అయితే గత 10-15 రోజులుగా ఈ రైతు బజార్లలోనూ కూరగాలయ ధరలు కొనుగోలుదారులకు కాస్తా భారంగానే మారాయి. దాదాపుగా ఏ ఒకటో, రెండో తప్ప అన్ని రకాల కూరగాయల ధర,వరలు సమస్యగనే మారాయి. దీంతో కొనుగోలుదారులు తమ వినియోగ స్థాయిని తగ్గించుకుని, తక్కువ పరిమాణంలో కూరగాయలను కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం గత రెండు రోజుల కిందట రైతుబజార్లలో కిలో పచ్చిమిర్చి ధర రూ.100



- కూరగాయల ధరలకు..రెక్కలు
- కొనుగోలుదారులకు కూర'గాయాలే'
- వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్న..ధరలు
- వర్షాభావ పరిస్థితులే..కారణం
- కొనేదెలా ? తినేదెలా ? అంటోన్న..అవసరార్థులు






గాయల ధరలు మాత్రమే కొనుగోలుదారులకు అందుబాటులో ఉండగా అవి సైతం కిలో రూ. 40 ల వరకు పలుకుతున్నాయి. ఒక నిమ్మకాయ ధర రూ.5లుగా, ఓ మునక్కాయ ధర రూ.10లుగా, ఇలా అధిక ధరలకు పలుకుతున్నాయి. ఈ నేపథ్యంలో కూరగాయల ధరలను తగ్గించేందుకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం సరైన,సత్వర చర్యలను తీసుకోవాలని కొనుగోలుదారులు కోరుతున్నారు.

వర్షాభావ పరిస్థితులే..కారణం : కర్నూలు ఉమ్మడి జిల్లాల పరిధిలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలోనే కూరగాయల ధరలు అధికంగా ఉంటున్నాయని సి.క్యాంప్ రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కళ్యాణి చెప్పారు. మరో వారం, పది రోజుల్లోనే కూరగాయల ధరలు తగ్గుముఖం పట్టే అవకాశమున్నట్లు ఆమె తెలిపారు. సరైన వర్షాలు లేక పంట దిగుబడి, సరఫరా మందగించిందన్నారు. అయితే..ప్రస్తుతం పులకుర్తి,బస్తిపాడు,తమ్మరాజుపల్లె, కలుగోట్ల,తదితర ప్రాంతాల నుంచి టమోటా,దోస,బీర లాంటి కూరగాయలు రైతుబజార్ కు వస్తున్నాయని చెప్పారు

# జులై 23 నుంచి మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో నాల్గవ టెస్ట్...

మన గళం : భారత్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లాండ్ ప్రస్తుతం 2-1తో ఆధిక్యంలో కొనసాగుతోంది. శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు జులై 23 నుంచి మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో నాల్గవ టెస్ట్ ఆడనుంది. ఇక్కడ టీమిండియా రికార్డ్ చాలా పేలవంగా ఉంది. లార్డ్స్‌లో జరిగిన ఉత్కంఠభరితమైన టెస్ట్‌లో భారత జట్టు 22 పరుగుల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇప్పుడు సిరీస్‌ను మరోసారి సమం చేయాలంటే, టీమ్ ఇండియా ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరిగే ఈ మ్యాచ్‌ను ఎలాగైనా గెలవాలి. ఈ మైదానంలో భారత జట్టు టెస్ట్ రికార్డును చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో టీం ఇండియా రికార్డ్.. : 1936లో ఈ ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో భారత జట్టు తన తొలి టెస్ట్ మ్యాచ్ ఆడింది. ఇది డ్రాగా ముగిసింది. ఇప్పటివరకు ఇక్కడ మొత్తం 9 టెస్ట్‌లు ఆడిన టీమిండియా ఒక్కదానిలోనూ గెలవలేదు. ఇందులో నాలుగు మ్యాచ్‌లు ఓడిపోగా, ఐదు మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. భారత జట్టు చివరిసారిగా 2014 ఆగస్టులో ఈ మైదానంలో టెస్ట్ మ్యాచ్ ఆడింది. అందులో ఇన్నింగ్స్ 54 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.



11 సంవత్సరాల తర్వాత అడుగుపెట్టిన భారత్.. : దాదాపు 11 సంవత్సరాల తర్వాత టీం ఇండియా ఇక్కడ టెస్ట్ ఆడనుంది. అంటే, ప్రస్తుత భారత జట్టులోని చాలా మంది సభ్యులకు మాంచెస్టర్ కొత్త అనుభవంగా ఉంటుంది. ఇంగ్లాండ్ ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో 84 టెస్టులు ఆడింది. వాటిలో 33 గెలిచింది. 15 ఓడిపోయింది. 36 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో అద్భుతమైన రికార్డు ఉన్న ఇంగ్లాండ్ అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మన్ జో రూట్‌ను ఆపడం భారత జట్టుకు చాలా ముఖ్యం.

రూట్ నంబర్-1 బ్యాట్స్‌మన్.. : ఈ మైదానంలో జో రూట్ 11 టెస్ట్ మ్యాచ్‌ల్లో 978 పరుగులు చేశాడు. ఇందులో ఒక డబుల్ సెంచరీ, ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక్కడ అతని అత్యధిక స్కోరు 254 పరుగులు. లార్డ్స్‌లో తన 37వ టెస్ట్ సెంచరీ సాధించిన తర్వాత, రూట్ మరోసారి ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో ఇంగ్లాండ్ ఆశాకిరణంగా మారనున్నాడు. సిరీస్‌లో నిలవాలంటే టీమ్ ఇండియా నాల్గవ టెస్ట్ మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. అదే సమయంలో, ఇంగ్లాండ్ జట్టు మరో విజయంతో సిరీస్‌లో తిరుగులేని ఆధిక్యాన్ని పొందుతుంది.

# క్రికెట్ అభివృద్ధిపై దృష్టి..!
# హెచ్‌సీఏలో పారదర్శకతకు పెద్దపీట

మన గళం : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)లో ప్రస్తుతం నెలకొన్న గందరగోళ పరిస్థితులను చక్కదిద్దేందుకు అపెక్స్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు తీసుకుంది. క్రికెట్ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా సీజన్‌ను సాఫీగా నిర్వహించేందుకు కౌన్సిల్ తాజాగా సమావేశమైంది. ఫోర్జరీ, నిధుల దుర్వినియోగం విషయంలో అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, కోశాధికారి సీజే శ్రీనివాసరావు అరెస్ట్ కావడం, కార్యదర్శి దేవరాజ్ పరారీలో ఉండటంతో హెచ్‌సీఏ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించాయి. ఈ నేపథ్యంలో హెచ్‌సీఏ రాజ్యాంగంలోని 15(7)ను అనుసరించి అత్యవసర నిర్ణయాలు తీసుకునేందుకు ఉపాధ్యక్షుడు సర్దార్ దల్జీత్‌సింగ్‌ను తాత్కాలిక అధ్యక్షుడిగా నియమిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. దీనికి తోడు సంయుక్త కార్యదర్శి బసవరాజు, కౌన్సిలర్ సునీల్‌కుమార్ అగర్వాల్, సీఏజీ నామినీ రాజశేఖర్ సభ్యులుగా హెచ్‌సీఏను ముందుకు నడిపించనున్నారు. ఫంక్షనల్ అపెక్స్ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు ఇలా ఉన్నాయి. ప్లేయర్స్ ఫిర్యాదు చేసేందుకు మూడంచల మెకానిజమ్‌ను హెచ్‌సీఏ తీసుకొచ్చింది. దీని ప్రకారం ప్లేయర్లు ఫిజికల్ బాక్స్, టోల్‌ఫ్రీ లైన్, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ సమస్యలను హెచ్‌సీఏ దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పించారు. ప్రతిభకు పెద్దపీట వేస్తూ హెచ్‌సీఏ అకాడమీని పూర్తిగా ప్రక్షాళన చేస్తూ పూర్తి స్థాయి డైరెక్టర్, కోచింగ్ బృందాన్ని నియమించే ప్రక్రియను మొదలుపెట్టనున్నారు. హెచ్‌సీఏలో జరుగుతున్న కార్యకలాపాల గురించి ఎప్పటికప్పుడు బీసీసీఐకి తెలియజేయాలని నిర్ణయించారు. హెచ్‌సీఏ పరిధిలోని అన్ని మైదానాల్లో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలని సభ్యులు తీర్మానం చేశారు. ఖాళీ అయిన సీఈవో పోస్ట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 25 ఆఖరి తేదీగా ప్రకటించారు.

# దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ విజయం




మన గళం ,హరారే: జింబాబ్వేలో జరుగుతున్న ముక్కోణపు టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్ ఆడిన తొలి మ్యాచ్‌లోనే గెలుపు బోణీ కొట్టింది. బుధవారం హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కివీస్.. 21 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 174 పరుగుల ఛేదనలో సఫారీలు 18.2 ఓవర్లలో 152 పరుగులకే ఆలౌట్ అయ్యారు. డెవాల్డ్ బ్రెవిస్ (35), జార్జ్ లిండె (30) పోరాడారు. మొదట బ్యాటింగ్ చేసిన కివీస్.. 9.3 ఓవర్లలో 70 పరుగులకే ఐదు కీలక వికెట్లు కోల్పోయినా మూడో స్థానంలో వచ్చిన టిమ్ రాబిన్సన్ (57 బంతుల్లో 75, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), బెవాన్ జాకబ్స్ (44) ధాటిగా ఆడటంతో ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 173/5 స్కోరు చేసింది. రాబిన్సన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# బీసీసీఐతో పీసీబీ సమావేశం..?
# ఆ రోజునే తేలనున్న ఆసియా కప్ భవిష్యత్తు.. ?

మన గళం : 2025 ఆసియా కప్ షెడ్యూల్ గురించి ఒక పెద్ద నివేదిక వెలువడుతోంది. ఈ టోర్నమెంట్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్‌కు సంబంధించి బీసీసీఐ, పీసీబీ సీనియర్ అధికారులు ఐసీసీ వార్షిక సర్వసభ్య సమావేశంలో అధికారికంగా సమావేశం కావొచ్చు అని తెలుస్తోంది. ఆసియా కప్ 2025 టోర్నమెంట్ కోసం అభిమానులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ టోర్నమెంట్ ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందనే దానిపై ఇప్పటివరకు ఎటువంటి నిర్ధారణ జరగలేదు. అయితే, ఇప్పుడు దీనికి సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వెలువడింది. ఐసీసీ వార్షిక సర్వసభ్య సమావేశం జులై 17, 20 మధ్య కొలంబోలో జరగనుంది. ఇక్కడ బీసీసీఐ, పీసీబీ సీనియర్ అధికారులు అధికారికంగా ఈ సమావేశానికి హాజరవుతారు. ఆసియా కప్‌నకు సంబంధించిన అన్ని నిర్ణయాలను ఆసియా క్రికెట్ కౌన్సిల్ తీసుకోవాల్సి ఉంది. కానీ, ఈ సీజన్ నిర్ణయం బీసీసీఐ, పీసీబీ తీసుకుంటాయని స్పష్టమైంది. కొన్ని రోజుల క్రితం వరకు, ఆసియా కప్ 2025లో టీం ఇండియా పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడుతుందని బీసీసీఐ ధృవీకరించలేదు. వాస్తవానికి బోర్డు స్వయంగా భారత ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి ఉంది. కానీ, ఇప్పుడు క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవీయ పార్లమెంటులో అంతర్జాతీయ టోర్నమెంట్‌లో టీం ఇండియా పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడుతుందని ప్రకటించారు. భారత క్రీడా మంత్రి ఈ ప్రకటనతో, ఆసియా కప్ నిర్వహణ కమిటీ ఇప్పటివరకు చాలా ఆర్థిక ఒత్తిడిలో ఉంది. కానీ, ఈ నిర్ణయంతో భారీ నష్టం నుంచి బయటపడింది. ఆసియా కప్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ నుంచి ఏసీసీ ఎక్కువ సంపాదిస్తుంది. నివేదికల ప్రకారం, జులై 24న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరగనున్న ఏసీసీ సమావేశానికి బీసీసీఐ నుంచి ఎవరూ హాజరు కారని తెలుస్తోంది. కానీ, ఇప్పుడు భారత ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన తర్వాత, త్వరలో ఆసియా కప్‌పై పెద్ద ప్రకటన చేయవచ్చు అని తెలుస్తోంది. ఆసియా కప్ చివరి సీజన్ 2023లో జరిగింది. ఈ సీజన్ ఫైనల్లో శ్రీలంకపై టీం ఇండియా విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 50 పరుగులకే ఆలౌట్ అయింది. టీం ఇండియా తరపున మహ్మద్ సిరాజ్ డేంజరస్ బౌలింగ్‌తో 6 వికెట్లు పడగొట్టగా, హార్దిక్ పాండ్యా మూడు వికెట్లు పడగొట్టాడు. లక్ష్యాన్ని ఛేదించిన టీం ఇండియా 6.1 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా మ్యాచ్‌ను గెలుచుకుంది.


Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310